ప్రజాశక్తి

శుక్రవారం 28 మార్చి 2025 8 పేజీలు

గుంటూరు పల్నాడు

వైసిపి వారికి టిడిపి వల

- అచ్చంపేట, దుగ్గిరాల ఎంపిపి స్థానాలు కైవసం
- గుంటూరు ఉపాధ్యక్ష పదవిని నిలబెట్టుకున్న వైసిపి
- నరసరావుపేటలో కోరం లేక ఎన్నిక వాయిదా

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

స్థానిక సంస్థల్లో పట్టుకోసం అధికార పార్టీ ప్రయత్నాలను ముమ్మరం చేసింది. ఇప్పటికే మున్సిపాల్టీలపై దృష్టి సారించిన టిడిపి తాజాగా మండల పరిషత్‌లపై కేంద్రీకరించింది. గుంటూరు, పల్నాడు జిల్లాల్లో స్థానిక సంస్థల్లో ఖాళీగా ఉన్న ఎంపిపి, వైఎస్ ఎంపిపి పదవులుకు గురువారం ఎన్నికలు జరగగా పలుచోట్ల వైసిపి వారికే టిడిపి తన కండువాలు కప్పి ఆ స్థానాలను కైవసం చేసుకుంది. కొన్ని మండలాల్లో ప్రయత్నాలు ఫలించలేదు. పోలీసులను ఉపయోగించి కొన్నిచోట్ల కిడ్నాపులకు పురమాయించారు. అయినా మెజార్టీ స్థానాల్లో వైసిపి తన స్థానాలను నిలబెట్టుకుంది.

గుంటూరు రూరల్ మండల పరిషత్ ఉపాధ్యక్షులుగా వైసిపికి చెందిన వెంగళాయపాలెం ఎంపిటిసి-1 కాకాని రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వైసిపికి పూర్తి మెజార్టీ ఉండటం, ఎవ్వరూ టిడిపి వైపు వెళ్లకపోవడం వల్ల గుంటూరు రూరల్ మండలంలో వైసిపి తనస్థానాన్ని పదిలపర్చుకుంది. నరసరావుపేట ఎంపిపి భర్త మూరబోయిన శ్రీనివాసరావును పోలీసులు బుధవారం అదుపులోకి తీసుకోగా మిగతా ఎంపిటిసిలకు పోలీసుల నుంచి బెదిరింపులు వచ్చాయి. అయితే వైసిపి సభ్యులు వ్యూహాత్మకంగా సమావేశానికి రాకపోవడంతో కోరం లేకపోవడంతో ఎన్నిక వాయిదా వేశారు. దుగ్గిరాల ఎంపిపిగా టిడిపికి చెందిన షేక్ జబీన్ ఏకగ్రీవమయ్యారు. 2021లో జరిగిన ఎన్నికల్లో టిడిపి, జనసేనకు కలిపి 10, వైసిపికి 8 స్థానాలు దక్కాయి. అయినా అప్పట్లో టిడిపి ఎంపిటిసికి జబీన్‌కు బిసి సర్టిఫికెట్ ఇవ్వకపోవడంతో వైసిపి ఎంపిపి స్థానాన్ని దక్కించుకుంది. కూటమి ప్రభుత్వం రావడంతో ఎంపిపి రాజీనామా చేశారు. తరువాత టిడిపి అభ్యర్థి జబీన్‌కు బిసి సర్టిఫికెట్ రావడంతో ఆమె ఎంపిపిగా ఎన్నికయ్యారు. అచ్చంపేట ఎంపిపిగా భూక్య సీతమ్మ భాయ్ ఎన్నికయ్యారు. వైసిపికి చెందిన సభ్యులు 10 మంది టిడిపిలో చేరడంతో ఆమె ఎన్నిక సునాయసమైంది.

పలు పంచాయతీల్లోనూ ఉపసర్పంచ్ ఎన్నికలు జరిగాయి. రొంపిచర్ల మండలంలో 6 గ్రామాల్లో ఉప సర్పంచ్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. కొత్తపల్లి, వడ్లమూడివారిపాలెం, అలవాల, అచ్చయ్యపాలెం, అన్నవరప్పాడు, తురుమెళ్ళ గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ ఎన్నికలు జరగగా తురుమెళ్ల ఉప సర్పంచ్ ఎన్నిక వాయిదా పడింది. మాచర్ల మండలం రాయవరం, జమ్మలమడక గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ ఎన్నికలు జరిగాయి.



దుగ్గిరాల నూతన ఎంపిపికి శుభాకాంక్షలు తెలుపుతున్న టిడిపి నాయకులు

చెరువులో పడి హాస్టల్ విద్యార్థి దుర్మరణం

వార్డెన్ సస్పెన్షన్ - విచారణకు మంత్రి ఆదేశం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి : వట్టిచెరుకూరులోని బీసీ హాస్టల్ విద్యార్థి బి.కిశోర్ (15) గురువారం చెరువులో పడి మృతి చెందారు. పల్నాడు జిల్లా వెందుర్తి మండలం గంగలకుంట గ్రామానికి చెందిన కిశోర్ బీసీ హాస్టల్‌లో ఉంటూ తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. దుర్ఘటన జరిగిన తరువాత గంగలకుంటలో ఉన్న మృతుని తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. దీనిపై రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత స్పందించారు. విద్యార్థులపై పర్యవేక్షణ లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన హాస్టల్ వార్డెన్ శారదారాణిని తక్షణమే సస్పెండ్ చేయాలని ఆదేశించడంతోపాటు దుర్ఘటనకు గల కారణాలపై విచారణకు ఆదేశించారు.

నారాయణ స్కూల్లో అదృశ్యమైన విద్యార్థి ఆచూకి తెలపాలి

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక పట్టాభిపురంలోని నారాయణ హైస్కూల్లో పదో తరగతి విద్యార్థి వి.ఓంసాయిరెడ్డి 40 రోజులుగా కనిపించకుండా పోయినా యాజమాన్యం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.కిరణ్ విమర్శించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ విద్యార్థి పాఠశాల హాస్టల్ నుంచి కనిపించకుండా వెళ్లాడని, తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు కూడా చేశారని చెప్పారు. అయితే యాజమాన్యం ఎలాంటి చర్యలూ తీసుకోవట్లేదని, ఫీజులపై ఉన్న శ్రద్ధ విద్యార్థులపై లేదని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా వరుసగా నారాయణ విద్యాసంస్థల్లో జరుగుతున్న పరిణామాలను రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు పట్టించుకోవడంలేదని అన్నారు. నారాయణ విద్యా సంస్థల యజమాని, మంత్రి నారాయణ ప్రభుత్వ పెద్దగా ఉండటంవల్ల వారి స్కూల్స్ కాలేజీల్లో జరుగుతున్న విషయాలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. అధికారులు, పోలీసులు, యాజమాన్యం విద్యార్థి ఆచూకీ తెలపాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు షేక్.సమీర్, నగర కార్యదర్శి ఎ.యశ్వంత్, నగర ఉపాధ్యక్షులు ఎస్.కె.సుభాని పాల్గొన్నారు.

జెడ్‌పి సమావేశం మరోసారి వాయిదా

బడ్జెట్ ఆమోదంపై తొలగని సందిగ్ధం

- 2 లో

ఫ్యాప్టో నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-గుంటూరు

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) గుంటూరు జిల్లా నూతన కార్యవర్గ ఎన్నికైంది. యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో ఫ్యాప్టో జిల్లా చైర్మన్ ఎం.కళాధర్ అధ్యక్షతన గురువారం జరిగిన సమావేశంలో యుటిఎఫ్ రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ ఎం.హనుమంతరావు ఎన్నిక నిర్వహించారు. నూతన చైర్మన్‌గా కె.నరసింహారావు (ఎపిటిఎఫ్ 1938), సెక్రటరీ జనరల్‌గా కె.వీరాంజనేయులు (ఎస్సి, ఎస్టీ సంఘం)ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కో చైర్మన్లుగా బి.సత్యం (హెచ్. ఎం.ఎ), షేక్ ఫైజుల్లా (డిటిఎఫ్), డిప్యూటీ సెక్రటరీ జనరల్స్‌గా యు.రాజశేఖర్‌రావు (యుటిఎఫ్), బి.సుబ్బారెడ్డి (ఎస్‌టియు), ఎమ్‌డి ఖలీదు (ఎపిటిఎఫ్ 257)ను ఎన్నుకున్నారు. నూతన చైర్మన్, సెక్రటరీ జనరల్ కె.నరసింహారావు, కె.వీరాంజనేయులు మాట్లాడుతూ అన్ని సంఘాల సహకారంతో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడానికి ఫ్యాప్టో తరపున కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఫ్యాప్టో సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

నరసింహారావు, వీరాంజనేయులు

బతుకు చిత్రం

పడవలతో సహవాసం.. నీటిపై జీవన పోరాటం... అంటూ సాగే మత్స్యకారుల బతుకు సమరాన్ని కళ్లకు కట్టేలా కుంచనపల్లి బకింగ్‌హామ్ కాల్వలో గురువారం కనిపించిన చిత్రం ఇంది.. ఇటీవల కృష్ణానది నుండి వచ్చే నీళ్లను అధికారులు నిలిపేయడంతో సీతానగరం నుండి దిగువకు నీరు తక్కువగా ఉండడంతో మత్యకారులు చేపలవేటను ప్రారంభించారు.

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

జడ్జి ఇట్లో పట్టుబడ్డ డబ్బు ఎవరిది?

కేంద్రం విచారణ చేసి నిజాలు చెప్పాలి

కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్ డిమాండ్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఢిల్లీలో హైకోర్టు న్యాయమూర్తి వర్మ నివాసంలో పట్టుబడిన రూ.500 కోట్లు ఎవరివో కేంద్ర ప్రభుత్వం నిగ్గు తేల్చాలని కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్ డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తికి చెందిన సొమ్ము వర్మ ఇంట్లో దొరికిందని అనుమానం వ్యక్తం చేశారు. గుంటూరులోని ఒక హోటల్‌లో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రధానికి, కేంద్ర హోం మంత్రికి, పోలీసులకు తెలియకుండా అంత డబ్బు వెళ్లదన్నారు. పోలవరంపై 2019లో అవినీతి ఆరోపణలు చేసిన ప్రధాని మోడీ ఆ తరువాత మిన్నకుండిపోయారన్నారు. చంద్రబాబుకు పోలవరం ఎటిఎంలాగా మారిందని మోడీ ఆరోపించారని, అవినీతిపై విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి విడదల రజని రూ.కోటి అవినీతి చేశారని కేసులు పెడుతున్న ఎసిబి పోలవరం అవినీతిపై ఎందుకు స్పందించలేదన్నారు. అసెంబ్లీలో

2లో

అసంబద్ధ రేషనలైజేషన్‌తో కార్మికులకు ఇక్కట్లు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరపాలక సంస్థ చేపట్టిన అసంబద్ధ రేషనలైజేషన్ వల్ల వివిధ శానిటరీ డివిజన్‌లలో పారిశుధ్య కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ది గుంటూరు జిల్లా మున్సిపల్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి బి.ముత్యాలరావు తెలిపారు. జిఎంసి కమిషనర్ ఛాంబర్‌లో గురువారం నిర్వహించిన ఉద్యోగులు, కార్మికుల ప్రత్యేక గ్రీవెన్స్‌లో పారిశుధ్య కార్మికులు రేషనలైజేషన్ వల్ల ఎదుర్కొంటున్న ఇబ్బందులను, ఆవేదనను అడిషనల్ కమిషనర్ చల్లా ఓబులేసు, ఇతర నగరపాలక సంస్థ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ముత్యాలరావు మాట్లాడుతూ రేషనలైజేషన్‌పై గతంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లగా ఇబ్బందులు లేకుండా రేషనలైజేషన్ చేస్తామని చెప్పారని, కానీ కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. నగరంలో వివిధ శానిటరీ డివిజన్‌లలో పని చేస్తున్న కార్మికులను మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనమైన గ్రామాలకు మార్చారని, సంగడిగుంటలో నివాసం ఉంటున్న కార్మికుల్ని గోరంట్లకు విధులు వేయడంతో రోజుకు రూ.200ల నుండి రూ.250లు ఛార్జీల కోసం ఖర్చు చేయాల్సి వస్తోందని వివరించారు. దీర్ఘకాలిక వ్యాధులతో ఇబ్బందులు పడుతున్న వారిని దూర ప్రాంతాల్లో కేటాయించారని, అధికారులు ఇష్టం వచ్చినట్లు కార్మికులను డివిజన్‌లు మార్చారని చెప్పారు. దీనికి ప్రత్యామ్నాయంగా ఇప్పటికే మున్సిపల్ కార్పొరేషన్‌లో సుమారు 250 మంది బదిలీ కార్మికులు ఉన్నారని, ఆ కార్మికులు అందరూ 'ఆప్కాస్‌లో నమోదై ఉన్నారని, ప్రభుత్వ అనుమతి తీసుకొని

2లో

అధికారులతో మాట్లాడుతున్న మున్సిపల్ యూనియన్ నాయకులు

రంజాన్ సమయాలు

ఇఫ్తార్ : 6.25 (శుక్రవారం - సాయంత్రం)

సహర్ : 4.49 (శనివారం - ఉదయం)

సత్తెనపల్లి 'బార్' అధ్యక్షునిగా అజయ్‌కుమార్

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్ : సత్తెనపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా గంగూరి అజయ్ కుమార్ ఎన్నికయ్యారు. గురువారం జరిగిన ఎన్నికల్లో అధ్యక్ష పదవికి చిలుక చంద్రశేఖర్, అజయ్ కుమార్ పోటిపడ్డారు. ఎన్నికల అధికారిగా గుజ్జర్లపూడి మార్కురావు వ్యవహరించారు. పోలైన 139 ఓట్లలో అజయ్‌కుమార్‌కు 85 ఓట్లు చంద్రశేఖర్‌కు 52, నోటకు 2 ఓట్లు పోలయ్యాయి. ఉపాధ్యక్ష పదవికి ఇద్దరు పోటీపడగా ఒక్క ఓటు మెజార్టీతో చిన్నం మణిబాబు ఎన్నికయ్యారు. కార్యదర్శిగా బయ్యారపు నరసింహారావు, సబ్ కోర్టు కార్యదర్శిగా షేక్ జానీ ఖాజావలీ ఎన్నియ్యారు. సంయుక్త కార్యదర్శిగా గుజ్జర్లపూడి సురేష్, కోశాధికారిగా బుర్రి సైదయ్య, లైబ్రేరియన్‌గా ఉల్లం మధుబాబు, మహిళా రిప్రజెంటివ్‌గా మహంకాళి కోటేశ్వరమ్మ, ఎగ్జిక్యూటివ్ మెంబర్ (జూనియర్) తవ్వా హరినాథ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ (సీనియర్) నిమ్మకాయల నాగులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

పారిశుధ్య కార్మికులకు పింఛనును పునరుద్ధరించాలి

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని పారిశుధ్య కార్మికులకు అమరావతి సామాజిక పింఛనును పునరుద్ధరించాలని, ప్రతి నెలా జీతం ఐదో తారీకు లోపు ఇవ్వాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికుల జీతం రూ.21 వేలకు పెంచాలని సిఐటియు రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.భాగ్యరాజు డిమాండ్ చేశారు. అసెంబ్లీ, సచివాలయ పారిశుధ్య కార్మికుల విస్తృత సమావేశం మల్కాపురంలో గురువారం జరిగింది. భాగ్యరాజు మాట్లాడుతూ అసెంబ్లీ, సచివాలయంలో పనిచేసే పారిశుధ్య కార్మికులకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాజధాని సామాజిక పెన్షన్ పునరుద్ధస్తామని వాగ్దానం చేసిందని గుర్తు చేశారు. కాంట్రాక్టర్ మారినప్పుడల్లా నెలలు తరబడి జీతాలు పెండింగ్ పెడుతున్నారని చెప్పారు.

అసంబద్ధ రేషనలైజేషన్‌తో కార్మికులకు ఇక్కట్లు

(మొదటి పేజీ తరువాయి)

వారిని రోజువారి మస్టర్ కార్మికులుగా మార్పుచేసి పని కల్పిస్తే ఏ ఒక్క కార్మికుడికీ ఇబ్బంది లేకుండా ఉంటుందని వివరించారు. 2023 డిసెంబర్‌లో 16 రోజుల సమ్మెకాలం జీతం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చినా జిఎంసి ఇంత వరకూ చెల్లించలేదని తెలిపారు. మరణించిన కార్మికుల అంత్యక్రియల ఖర్చులు అదేరోజు చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని, హెడ్ వాటర్ వర్క్స్, సెక్యూరిటీ, టౌన్‌ప్లానింగ్ దళం కార్మికుల రక్షణ పరికరాలు, టూల్ కిట్స్ ఇవ్వాలని, వెహికల్ షెడ్ డ్రైవర్లు, క్లీనర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వితనిపత్రాలిచ్చారు. అధికారులను కలిసినవారిలో యూనియన్ నగరపాలక సంస్థ కమిటి అధ్యక్షులు పి.శ్రీనివాసరావు, వై.ప్రభుదాసు, కె.మరియదాసు, జశ్వంత్, గుంటూరు శానిటేషన్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్.శంకరరావు, ఎస్.ఉదయ్‌కుమార్, కార్మికులు ఉన్నారు.

జడ్జి ఇట్లో పట్టుబడ్డ డబ్బు ఎవరిది?

(మొదటి పేజీ తరువాయి)

ఎస్‌సి వర్గీకరణ బిల్లు మాల, మాదిగ కులాల మధ్య చిచ్చు రేపిందని, న్యాయమూర్తుల నియామకాలు, బ్యాంకు రుణాలు, కాంట్రాక్టుల్లో వర్గీకరణ ఉండాలని, చిన్న ఉద్యోగాల్లో అవసరం లేదని అన్నారు. దేశంలో నిరుద్యోగం పెరిగిపోయిందని, బీటెక్ చదివిన వారు కూలీ పనులకు వెళు న్నారని అన్నారు. రాజధానిలో పిచ్చి చెట్లు కొట్టడానికి బడా కాంట్రాక్టు సంస్థకు పనులు అప్పగించారని, స్థానికంగా ఉన్న నిరుద్యోగులకు ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. రాష్ట్రంలో వైసిపి పని అయిపోయిందని, ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని, ఎస్టీలు, ఓబిసీలు, మైనార్టీలు, ప్రభుత్వ ఉద్యోగులు, జర్నలిస్టులలో తమ పార్టీపై సానుకూలత పెరుగుతోందని అన్నారు.

జెడ్‌పి సమావేశం మరోసారి వాయిదా

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం మరోసారి వాయిదా పడింది. ఈనెల 29న సమావేశం నిర్వహించాలని తొలుత నిర్ణయించిన అధికారులు చైర్‌పర్సన్ హెనీ క్రిస్టినా సూచనతో వాయిదా వేశారు. ఈనెల 29న టిడిపి ఆవిర్భావ దినోత్సవం అని ఆలస్యంగా గ్రహించిన ఆమె సమావేశాన్ని వాయిదా వేసినట్టు తెలిసింది. ఈనెల 15న జిల్లా పరిషత్ సమావేశం ఏర్పాటు చేయగా వైసిపి సభ్యులంతా హాజరుకాకపోవడంతో కోరం లేకపోవడంతో సమావేశాన్ని వాయిదా వేశారు. 15 రోజుల తరువాత 29న సమావేశం నిర్వహణకు తొలుత అనుమతించిన చైర్‌పర్సన్ తరువాత మళ్లీ వాయిదా వేయాలని జెడ్‌పి సిఈవోను ఆదేశించారు. జిల్లా పరిషత్

బడ్జెట్ ఆమోదంపై తొలగని సందిగ్ధం

బడ్జెట్ మార్చిలోగా ఎట్టిపరిస్థితుల్లోనూ ఆమోదం పొందాలని భావించిన సిఈవో జ్యోతిబసు సమావేశం నిర్వహణకు మొగ్గుచూపినా చైర్‌పర్సన్ ససేమిరా అనడంతో సమావేశం వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు.

జిల్లా పరిషత్‌లో మొత్తం 57 స్థానాలకు గాను 2021లో 54 స్థానాలకు ఎన్నికలు జరిగాయి. 53 జెడ్‌పిటిసిలను వైసిపి కైవసం చేసుకోగా శావల్యాపురం స్థానాన్ని టిడిపి గెల్చుకుంది. అయితే ఎన్నికల ముందు జెడ్‌పి చైర్‌పర్సన్ హెనీ క్రిస్టినాతో టిడిపిలో చేరాగా అనంతరం దశల వారీగా మరో 11 మంది జెడ్‌పిటిసిలు టిడిపిలో చేరారు. అయితే ఇప్పటికి వైసిపికి 41 మంది జెడ్‌పిటిసిలు ఉండటంతో చైర్‌పర్సన్ ఏకపక్షంగా సమావేశం నిర్వహించే అవకాశం లేదు. వైసిపి వారు రాకున్నా టిడిపికి చెందిన 12 మంది జెడ్‌పిటిసిలు, జిల్లాలోని ఎమ్మెల్యేలు, ముగ్గురు ఎంపిలు, ఎమ్మెల్సీలంతా హాజరైతే కోరం ఉండి సమావేశం నిర్వహణకు అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. కానీ ఈనెల 29న టిడిపి ప్రజా ప్రతినిధులంతా వస్తారని నమ్మకం లేకపోవడంతో సమావేశం వాయిదా వేయాల్సి వచ్చిందని క్రిస్టీనా తన అనుచరులకు చెప్పినట్లు తెలిసింది. ప్రస్తుతం జిల్లా పరిషత్ బడ్జెట్ ఆమోదం సందిగ్ధంలో పడింది. మార్చి 31లోపు ఆమోదించే అవకాశం లేకపోవడంతో జిల్లా కలెక్టరు ద్వారా ప్రభుత్వానికి నివేదిక పంపి ఆమోదం పొందుతారని అధికార వర్గాలు తెలిపాయి. కోరం కోసం టిడిపి సభ్యులంతా సమావేశానికి హాజరు కావాలంటే చాలా కష్టమని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో తదుపరి సమావేశం ఎప్పుడు నిర్వహించేదీ త్వరలో తెలియజేస్తామని జెడ్‌పి సిఇఒ చెప్పారు.

నరసరావుపేట వైస్ ఎంపిపి ఎన్నిక వాయిదా

- పోలీసుల అదుపులో ఎంపిపి భర్త
- టిడిపిలో చేరడానికి సిద్ధమైన ఎంపిటిసిలను మాజీ ఎమ్మెల్యే నిర్బంధించారని ఎమ్మెల్యే ఆరోపణ

ఎన్నికకు హాజరైన ఎంపిటిసిలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మండల పరిషత్ ఉపాధ్యక్ష పదవికి జరుగుతున్న ఎన్నికల ప్రక్రియ ఉద్రిక్తంగా మారింది. గురువారం ఎన్నిక జరగాల్సి ఉండగా ఎంపిపి భర్త మూరబోయిన శ్రీనివాసరావును పోలీసులు బుధవారం అదుపులోకి తీసుకున్నారు. మండలంలో 17 మంది ఎంపిటిసిలు ఉండగా గత స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్నింటినీ వైసిపి కైవసం చేసుకుంది. వీరిలో అల్లూరివారిపాలెం ఎంపిటిసి యాంపాటి లక్ష్మీ మృతి చెందగా ఒకరు టిడిపి చేరారు. 15 మంది వైసికికి చెందిన ఎంపిటిసిలున్నారు. ఉపాధ్యక్షుని ఎన్నిక జరగాలంటే కనీసం 9 మంది ఎంపిటిసిలు హాజరవ్వాల్సి ఉండగా ఐదుగురే హాజరయ్యారు. దీంతో కోరం లేకపోవడంతో ఎన్నికను వాయిదా వేస్తున్నట్లు ఎన్నికల అధికారి ఐ.మురళి ప్రకటించారు.

టిడిపిలో చేరాల్సిన వారిని నిర్బంధించారు : ఎమ్మెల్యే

ఉపాధ్యక్ష ఎన్నికలపై ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు విలేకర్లతో మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో స్థానిక ఎన్నికలు ప్రజాస్వామ్య విరుద్ధంగా జరిగాయని, నామినేషన్ కూడా వేయనివ్వకుండా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి దుర్మార్గంగా వ్యవహరించారని విమర్శించారు. వైసిపి హయాంలో అక్రమంగా గెలిచిన ఎంపిటిసిలు కూటమి పాలన నచ్చి తమకు మద్దతు ఇవ్వడానికి సిద్ధపడగా వారిని మాజీ ఎమ్మెల్యే నిర్బంధించారని, ఇందుకుగాను ఆయన్ను అరెస్టు చేయాలని అన్నారు. వైసిపి హయాంలో శ్రీనివాసరెడ్డి పాల్పడిన అవినీతి, అక్రమాలపై విచారణ జరిపి చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. మరోవైపు మూరబోయిన శ్రీనివాసరావును పోలీసులు అదుపులోకి తీసుకోవడాన్ని మాజీ ఎమ్మెల్యే శ్రీనివాసరెడ్డి ఖండించారు. భయాందోళనలకు గురిచేసేలా వ్యవహరించడం దారుణమన్నారు. ఎస్‌పి కార్యాలయంలో ఫిర్యాదు చేసినా పట్టించుకునే పరిస్థితి లేదన్నారు.

ఐదుగురు ఉపసర్పంచ్‌లు ఏకగ్రీవం

రొంపిచర్ల మండలం కొత్తపల్లి, వడ్లమూడివారిపాలెం, అలవాల, అచ్చయ్యపాలెం, అన్నవరప్పాడు, తురుమెళ్ళ గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ ఎన్నికలు జరగగా తురుమెళ్లలో కోరం లేకపోవడంతో వాయిదా పడింది. వడ్లమూడివారిపాలెం ఉపసర్పంచ్‌గా వడ్లమూడి రాంబాబు, కొత్తపల్లిలో గంటా వెంకటేశ్వరరావు, అలవాలలో పాపసాని వరలక్ష్మీ, అచ్చయ్యపాలెంలో గాడిపర్తి సత్యనారాయణ, అన్నవరప్పాడులో గోపు వెంకటరెడ్డి ఉసర్పంచ్‌లుగా ఎన్నికయ్యారు.

ఎన్నికయ్యాక టిడిపిలోకి.. పదవి దక్కనివ్వబోమన్న వైసిపి..

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

మండలంలోని కోనంకి, బ్రహ్మణపల్లి, న్యూ వెల్లంపల్లిలో గురువారం ఉపసర్పంచ్ ఎన్నికలు రసవత్తరంగా సాగాయి. కామేపల్లిలో గత సర్పంచ్ ఎన్నికల్లో ఇరు పార్టీల నాయకులు ఆమోదం మేరకు మూడున్నర సంవత్సరాలు కాలం వైసిపి పార్టీ, సంవత్సరన్నర కాలం మరోక పార్టీ ఉపసర్పంచ్ పదవి పంచుకునే విధంగా ఒప్పందం జరిగింది. రాబోయే సంవత్సన్నర కాలం ఉపసర్పంచ్‌గా రొండి మంగమ్మను ఏకగ్రీవం చేసుకున్నారు. ఇటీవల నూతన పంచాయితీగా ఏర్పాటైన న్యూ వెల్లంపల్లి ఎన్నికకు 8 మంది వార్డు సభ్యులకుగాను ఇద్దరే హాజరు కావడంతో కోరం లేనందున వాయిదా వేశారు. కోనంకి ఉప సర్పంచ్ ఎన్నికల్లో వైసిపికి చెందిన 12మంది వార్డు మెంబర్లు 9వ వార్డు మెంబర్ ఇర్ల సాంబయ్యను ముందస్తు ఒప్పందంలో భాగంగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అయితే ఎన్నిక అనంతరం ఆయన టిడిపిలో చేరడంతో మిగిలిన వార్డు మెంబర్లు అవాకయ్యారు. ఎన్నిక చెల్లనివ్వబోమని, ప్రస్తుత ఉన్న ఉపసర్పంచ్‌ను సెలవు పెట్టనివ్వబోమని స్పష్టం చేశారు. అవసరమైతే మరో మూడు నెలలల్లో అవిశ్వాస తీర్మానం పెట్టి అయినా పదవి లేకుండా చేస్తామన్నారు.

టిడిపిలో పలువురి చేరిక

పిడుగురాళ్ల పట్టణంలోని టిడిపి కార్యాలయంలో కోనకి ఉపసర్పంచ్ సహా మరి కొందురు టిడిపి చేరినట్లు పార్టీ మండల అధ్యక్ష్యలు గండికోట వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ కోనంకి ఎన్నికల్లో 9వ వార్డు నుండి ఉపసర్పంచ్‌గా ఎన్నికైన ఇర్ల సాంబయ్య మరియు 4వ వార్డుకు చెందిన బాణావత్ దుర్గ నాయక్,10వ వార్డు సభ్యులు రాణి భర్త బాబు,12వ వార్డు సభ్యులు పులిచర్ల ఆదిలక్ష్మీ భర్త చిన గురవయ్య, మరికొన్ని కుటుంబాలు టిడిపిలో చేరినట్లు చెప్పారు. కార్యక్రమంలో టిడిపినాయకులు టి.రామస్వామి వి.సర్వేస్వరావు, వై.నారాయణరావు, ఎన్.శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్యాలయము, తిమ్మాపురం
టెండర్ ప్రకటన

ఆర్.ఓ.సి.నెం: 03/2025, తేది 24-03-2025.

గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు మండలం, తిమ్మాపురం గ్రామ పంచాయతి కి 2025-26 సం నకు ఈ దిగువ షెడ్యుల్లో చూపబడిన విధముగా ప్రజారోగ్య పనులు చేయుటకు వ్యక్తులు సేవలు, రక్షిత మంచినీటి పథకమునకు చెందిన పనులు చేయుటకు వ్యక్తుల సేవలు వీధి లెట్లు రిపేర్ చేయు వ్యక్తి సేవలు, 2025-26 సం P.W.S. స్కీమ్ సామానులు, విద్యుత్ విడి భాగములు, మరియు స్టేషనరీ సామానులు, ప్రజారోగ్య సామానులు సప్లైచేయుట, సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. సీల్డ్ టెండర్లు గ్రామ పంచాయతి కార్యాలయములో పంచాయతి కార్యదర్శి గారిచే గాని, వారిచే అనుమతి పొందిన వారిచే గాని 29-03-2025 మధ్యాహ్నం గం. 1-00 ల వరకు అదేరోజు సాయంత్రం గం. 4-00 లకు హాజరైన టెండరు దారుల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరువబడును. టెండర్ దాఖలు చేయువారు టెండర్ ధరావత్తు చెల్లించి రశీదు పొంది టెండర్ ఫారంకు జతపరచవలెను. టెండర్ షరతులు ఇతర వివరములు కార్యాలయపు పనివేళల యందు అడిగి తెలుసుకొనవలయును.

షెడ్యూలు

వ నెం	టెండర్ వివరములు	ధరావత్తు
1.	2025-26 వ సం॥ మునకు టెండర్ పద్ధతి పై మోటార్ ఆపరేటర్ పోస్ట్ - 1	100
2.	2025-26 వ సం॥ మునకు టెండర్ పద్ధతిపై ఎలక్ట్రీషియన్ పోస్ట్ -1	100
3.	2025-26 వ సం॥ మునకు ప్రజారోగ్య సామానులు సప్లైచేయుట.	200
4.	2025-26 వ సం॥ మునకు P.W.S. స్కీమ్ సామానులు సప్లైచేయుట.	200
5.	2025-26 వ సం॥ మునకు విద్యుత్ విడి భాగములు సప్లైచేయుట.	200
6.	2025-26 వ సం॥ మునకు స్టేషనరి సామానులు సప్లైచేయుట.	200

స్థలము :-తిమ్మాపురం
తేది :-24-3-2025

సం॥ కె.సురేష్‌బాబు
పంచాయతీ కార్యదర్శి,
తిమ్మాపురం గ్రామపంచాయతీ.

మహారాజశ్రీ చిలకలూరిపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు నందు
I.A.NO. 651/2024 IN O.S No 288 /2022

Between:
ఊటుకూరి సత్యనారాయణ ... పిటిషనరు /వాది
Vs.
చేవూరి హరిప్రసాద్ (died) మరియు ఇతరులు
... రెస్పాండెంట్ /ప్రతివాదులు

4th Respondent : చేవూరి కోటేశ్వర కుమార్, తండ్రి (లేట్) హరిప్రసాదరావు
5th Respondent : చేవూరి మోహన మురళీ కృష్ణ, తండ్రి (లేట్) హరిప్రసాదరావు
R4&R5 are R/o.25-267, సుబ్బయ్యతోట, చిలకలూరిపేట పట్టణం మరియు మండలం, పల్నాడు జిల్లా.

పై నంబర్ దావా నందు మీరు ప్రతివాదులు అయివున్నారు. కోర్టు వారు మీకు సమన్లు/నోటీసులను పంపినను మీరు తీసుకోనక, కాలయాపన చేయుచున్నందున కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము పేపరు ప్రకటన ద్వారా తెలియజేయడమైనది ఏమనగా పైనంబరు దావాలో మీయొక్క హాజరు నిమిత్తమై తేది. 25.04.2025 నకు వాయిదా అయివున్నది. కనుక సదరు వాయిదా తేదిన మీరు ఉదయం 10గం.30నిముషాలకు స్వయముగా కాని, వకీలు ద్వారా కానీ పైకోర్టువారి ఎదుట హాజరయి సదరుదావాలో మీఅభ్యంతరములు తెలియజేసుకొనగలరు, లేనియెడల మీపరోక్షముగా తీర్మానము చేయబడునని తెలియచేయడమైనది.

// కోర్టు వారి ఆర్డర్ ప్రకారము //

స్థలం : చిలకలూరిపేట
తేది : 27.03.2025

ఇట్లు
పోలూరు పాండురంగారావు,
పోలూరు పురుషోత్తమరావు,
న్యాయవాదులు, చిలకలూరిపేట

గ్రామ పంచాయితీ కార్యాలయం, రావెల
టెండరు నోటీసు

తేదీ :28/03/2025.

గుంటూరు జిల్లా తాడికొండ మండలం రావెల గ్రామ పంచాయితీకి 2025-26 ఆర్థిక సంవత్సరానికి అవసరమైన ఈ క్రింది ఉదహరించిన సామగ్రి సప్లై చేయుటకు గాను సీల్డు కవర్ టెండర్లు కోరబడుచున్నది. ఆసక్తి గల వారు వారి సీల్డ్ కవర్ టెండర్లను తేదీ. 05.04.2025 న సాయంత్రం 3.00 గంటల లోపు ఈ క్రింది సంతకందారునికి గాని వారి అనుమతి పొందిన వారికి గాని అందజేయవలసిందిగా కొరడమైనది. సకాలంలో రాని టెండరర్లు మరియు ధరావత్తు చెల్లించని టెండర్లు స్వీకరించబడవు. ఇతర వివరాల కొరకు కార్యాలయ పని వేళలో అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	టెండరు వివరములు	ధరావత్తు
1.	2025-26 ఆర్థిక సంవత్సరమునకు అవసరమైన PWS సామగ్రి సప్లై చేయుట	200/-
2.	2025-26 ఆర్థిక సంవత్సరమునకు అవసరమైన ఎలక్ట్రికల్ సామగ్రి సప్లై చేయుట	200/-
3.	2025-26 ఆర్థిక సంవత్సరమునకు అవసరమైన పి.హెచ్. సామగ్రి సప్లై చేయుట	200/-
4.	2025-26 ఆర్థిక సంవత్సరమునకు అవసరమైన స్టేషనరీ సామగ్రి సప్లై చేయుట	200/-

(స//) షేక్ మస్తాన్ షరీఫ్, పంచాయితీ కార్యదర్శి,
గ్రామ పంచాయితీ, రావెల, తాడికొండ మండలం.

గ్రామ పంచాయితీ కార్యాలయము, హరిశ్చంద్రపురం
టెండరు ప్రకటన

గుంటూరు జిల్లా తుళ్ళూరు మండలం, హరిశ్చంద్రపురం గ్రామ పంచాయితీకి ఈ దిగువ తెల్పిన షెడ్యూల్లో చూపిన సామానులు సరఫరా చేయుటకు / మనుషుల సర్వీసు కొరకు సీల్డు టెండర్లు గ్రామ పంచాయితీ కార్యాలయంలో కార్యదర్శి గారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని ది. 29-03-2025వ తేదీ సాయంత్రం 3-00 గం.లకు స్వీకరించబడి అదేరోజు సాయంత్రం 3-30 ని॥లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరవబడును.టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూల్లో తెలిపిన ధరావత్తు చెల్లించిన రశీదును జత పరచి టెండరు దాఖలు చేయవలెను. ఎ ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఏ కారణము తెలుపకయే టెండర్లు వాయిదా వేయుటకు లేదా మార్పులు చేయుటకు కార్యదర్శిగారికి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములకు కార్యాలయం పనివేళల యందు సంప్రదించవచ్చును.

షెడ్యూలు

వ.నెం.	వివరములు	ధరావత్తు
01.	2025-26 సం॥నకు గ్రామ పంచాయితీకి అవసరమగు ప్రజారోగ్య సామానులు సరఫరా చేయుట	రూ.200-00
02.	2025-26 సం॥నకు గ్రామ పంచాయితీకి అవసరమగు పిడబ్ల్యుఎస్ సామానులు సరఫరా చేయుట	రూ.200-00
03.	2025-26 సం॥నకు గ్రామ పంచాయితీకి అవసరమగు ఎలక్ట్రికల్ సామానులు సరఫరా చేయుట	రూ.200-00
04.	2025-26 సం॥నకు గ్రామ పంచాయితీకి అవసరమగు స్టేషనరీ సామానులు సరఫరా చేయుట	రూ.100-00

(సం॥) రావూరి శివసత్యనారాయణ
పంచాయితీ కార్యదర్శి, గ్రామ పంచాయితీ, హరిశ్చంద్రపురం

గ్రామ పంచాయతీ కార్యాలయము, మేడవారిపాలెం
టెండర్ ప్రకటన

ఆర్.ఓ.సి.నెం: **03/2025,** తేది **24-03-2025.**

గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు మండలం, మేడవారిపాలెం గ్రామ పంచాయతి కి 2025-26 సం నకు ఈ దిగువ షెడ్యుల్లో చూపబడిన విధముగా ప్రజారోగ్య పనులు చేయుటకు వ్యక్తులు సేవలు, రక్షిత మంచినీటి పథకమునకు చెందిన పనులు చేయుటకు వ్యక్తుల సేవలు వీధి లెట్లు రిపేర్ చేయు వ్యక్తి సేవలు, 2025-26 సం P.W.S. స్కీమ్ సామానులు, విద్యుత్ విడి భాగములు, మరియు స్టేషనరీ సామానులు, ప్రజారోగ్య సామానులు సప్లైచేయుట, సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. సీల్డ్ టెండర్లు గ్రామ పంచాయతి కార్యాలయములో పంచాయతి కార్యదర్శి గారిచే గాని, వారిచే అనుమతి పొందిన వారిచే గాని 29-03-2025 మధ్యాహ్నం గం. 1-00 ల వరకు అదేరోజు సాయంత్రం గం. 4-00 లకు హాజరైన టెండరు దారుల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరువబడును. టెండర్ దాఖలు చేయువారు టెండర్ ధరావత్తు చెల్లించి రశీదు పొంది టెండర్ ఫారంకు జతపరచవలెను. టెండర్ షరతులు ఇతర వివరములు కార్యాలయపు పనివేళల యందు అడిగి తెలుసుకొనవలయును.

షెడ్యూలు

వ నెం	టెండర్ వివరములు	ధరావత్తు
1.	2025-26 వ సం॥ మునకు టెండర్ పద్ధతి పై మోటార్ ఆపరేటర్ పోస్ట్ - 1	100
2.	2025-26 వ సం॥ మునకు టెండరు పద్ధతిపై స్వీపర్ పోస్టు-1	100
3.	2025-26 వ సం॥ మునకు ప్రజారోగ్య సామానులు సప్లైచేయుట.	200
4.	2025-26 వ సం॥ మునకు P.W.S. స్కీమ్ సామానులు సప్లైచేయుట.	200
5.	2025-26 వ సం॥ మునకు విద్యుత్ విడి భాగములు సప్లైచేయుట.	200
6.	2025-26 వ సం॥ మునకు స్టేషనరి సామానులు సప్లైచేయుట.	200

స్థలము :- మేడవారిపాలెం
తేది :-24-3-2025

సం॥ ఎ. లక్ష్మీ ప్రసన్నకుమారి
పంచాయతీ కార్యదర్శి,
మేడవారిపాలెం గ్రామపంచాయతీ.

గ్రామ పంచాయితీ కార్యాలయం, కోపల్లె
టెండరు నోటీసు

ఆర్ ఓ సి నెం:02/2025 **తేదీ :25/03/2025.**

గుంటూరు జిల్లా, తెనాలి మండలం, కోపల గ్రామపంచాయతీకి ఈ దిగువ తెల్పిన షెడ్యూల్ దాఖలా సామాన్లు సరఫరా చేయుట కొరకు సీల్డు వేసిన టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు గ్రామపంచాయతీ కార్యాలయం నందు ది. 7-4-2025 మధ్యాహ్నం 3 గం.లకు సీల్డు చేసిన టెండర్లు స్వీకరించబడును. సదరు టెండర్లు అదేరోజు మధ్యాహ్నం 3-30 గం.లకు అప్పటికి హాజరు కాబడిన టెండరుదారుల సమోంలో పంచాయతీ కార్యదర్శి వారిచే టెండర్లు తెరువబడును. టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూలు దాఖలా ధరావత్తులు చెల్లించి రశీదులను టెండుకు జతచేయవలెను. ధరావత్తులు చెల్లించని టెండర్లు ఆమోదించబడవు. టెండర్లు తిరస్కరించుటకు, లేక ఆమోదించుటకు కార్యదర్శి గారికి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములకు కార్యాలయము పనిచేయు సమయములో సంప్రదించవచ్చును.

వ.నెం.	వివరములు	టెండరు ధరావత్తు రూ.
1.	2025 - 2026వ సం॥నకు ప్రజారోగ్య సామాన్లు సరఫరా చేయుటకు	100-00
2.	2025 - 2026వ సం॥నకు చేతిపంపు సామాన్లు సరఫరా చేయుటకు	100-00
4.	2025 - 2026వ సం॥నకు స్టేషనరీ సామానులు సప్లయి చేయుట	50-00
4.	2025 - 2026వ సం॥నకు వీధి దీపాల విడి పరికరాలు సప్లయి చేయుట	100-00
5.	2025 - 2026వ సం॥నకు టెండరు పద్ధతిపై స్వీపరుగా పనిచేయుటకు 2 పోస్టులు (1-4-2025 నుండి 31-3-2026 వరకు)	50-00
6.	2025 - 2026వ సం॥నకు టెండరు పద్ధతిపై ఎలక్ట్రీషియన్‌గా పనిచేయుటకు 1 పోస్టు (1-4-2025 నుండి 31-3-2026 వరకు)	50-00
7.	2025 - 2026వ సం॥నకు టెండరు పద్ధతిపై కంప్యూటర్ ఆపరేటర్‌గా పని చేయుటకు 1 పోస్టు (1-4-2025 నుండి 31-3-2026 వరకు)	50-00

గమనిక : గ్రామపంచాయతీ నిధులు సమృద్ధిగా ఉన్నప్పుడు CFMS ద్వారా మాత్రమే వేతనములు మరియు బిల్లులు చెల్లించబడును.

సం॥ మల్లిపెద్ది కిషోర్, పంచాయితీ కార్యదర్శి,
గ్రామపంచాయితీ, కోపల్లె.

నేడు మున్సిపల్ కమిషనర్‌కు అపార్ట్మెంట్ వాసులు అర్జీ

ప్రజాశక్తి- తాడేపల్లి : తాడేపల్లి మున్సిపల్ కమిషనర్ ఎస్ కే ఆలీ బాషా కు తాడేపల్లి పట్టణంలోని అపార్ట్మెంట్ వాసులు శుక్రవారం తాడేపల్లిలోని కార్యాలయంలో ఉదయం 11 గంటలకు తాను ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని అర్జీ ఇవ్వనున్నారు. అపార్ట్మెంట్ వాసులకు పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ జొన్నవిత్తుల శేషయ్య తమ సంపూర్ణ మద్దతు తెలియజేశారు. అపార్ట్‌మెంట్ వాసులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

గ్రామ పంచాయితీ కార్యాలయము, అబ్బరాజుపాలెం
టెండరు ప్రకటన

గుంటూరు జిల్లా తుళ్ళూరు మండలం, అబ్బరాజుపాలెం గ్రామ పంచాయితీకి ఈ దిగువ తెల్పిన షెడ్యూల్లో చూపిన సామానులు సరఫరా చేయుటకు / మనుషుల సర్వీసు కొరకు సీల్డు టెండర్లు గ్రామ పంచాయితీ కార్యాలయంలో కార్యదర్శి గారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని ది. 29-03-2025వ తేదీ ఉదయం 11,00లకు స్వీకరించబడి అదేరోజు ఉదయం 11-30 ని॥లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరవబడును.టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూల్లో తెలిపిన ధరావత్తు చెల్లించిన రశీదును జత పరచి టెండరు దాఖలు చేయవలెను. ఎ ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఏ కారణము తెలుపకయే టెండర్లు వాయిదా వేయుటకు లేదా మార్పులు చేయుటకు కార్యదర్శిగారికి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములకు కార్యాలయం పనివేళల యందు సంప్రదించవచ్చును.

షెడ్యూలు

వ.నెం.	వివరములు	ధరావత్తు
01.	2025-26 సం॥నకు గ్రామ పంచాయితీకి అవసరమగు ప్రజారోగ్య సామానులు సరఫరా చేయుట	రూ.200-00
02.	2025-26 సం॥నకు గ్రామ పంచాయితీకి అవసరమగు పిడబ్ల్యుఎస్ సామానులు సరఫరా చేయుట	రూ.200-00
03.	2025-26 సం॥నకు గ్రామ పంచాయితీకి అవసరమగు ఎలక్ట్రికల్ సామానులు సరఫరా చేయుట	రూ.200-00
04.	2025-26 సం॥నకు గ్రామ పంచాయితీకి అవసరమగు స్టేషనరీ సామానులు సరఫరా చేయుట	రూ.100-00
05.	2025-26 సం॥నకు గ్రామ పంచాయితీకి అవసరమగు బోర్‌వెల్ సామానులు సరఫరా చేయుట	రూ.100-00
06.	2025-26 సం॥నకు టెండరు పద్ధతిపై స్వీపరు పోస్టు (1) వ్యక్తి సర్వీసు కొరకు (1-4-2024 నుండి 31-3-2026 వరకు)	100-00 (ఒక్క పోస్టుకి)
07.	2025-26 సం॥నకు టెండరు పద్ధతిపై మోటారు ఆపరేటర్ పోస్టు (1) వ్యక్తి సర్వీసు కొరకు (1-4-2024 నుండి 31-3-2026 వరకు)	100-00 (ఒక్క పోస్టుకి)

(సం॥) రావూరి శివసత్యనారాయణ
పంచాయితీ కార్యదర్శి, గ్రామ పంచాయితీ, అబ్బరాజుపాలెం.

గ్రామ పంచాయితీ కార్యాలయం, సంగం జాగర్లమూడి
టెండరు నోటీసు

ఆర్ ఓ సి నెం:04/2025 **తేదీ :26/03/2025.**

గుంటూరు జిల్లా, తెనాలి మండలం, సంగం జాగర్లమూడి గ్రామపంచాయతీకి ఈ దిగువ తెల్పిన షెడ్యూల్ దాఖలా సామాన్లు సరఫరా చేయుట కొరకు సీల్డు వేసిన టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు గ్రామపంచాయతీ కార్యాలయం నందు ది. 7-4-2025 ఉదయం 10-30 గం.లకు సీల్డు చేసిన టెండర్లు స్వీకరించబడును. సదరు టెండర్లు అదేరోజు ఉదయం 11-00 గం.లకు అప్పటికి హాజరు కాబడిన టెండరుదారుల సమోంలో పంచాయతీ కార్యదర్శి వారిచే టెండర్లు తెరువబడును. టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూలు దాఖలా ధరావత్తులు చెల్లించి రశీదులను టెండుకు జతచేయవలెను. ధరావత్తులు చెల్లించని టెండర్లు ఆమోదించబడవు. టెండర్లు తిరస్కరించుటకు, లేక ఆమోదించుటకు కార్యదర్శి గారికి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములకు కార్యాలయము పనిచేయు సమయములో సంప్రదించవచ్చును.

వ.నెం.	వివరములు	టెండరు ధరావత్తు రూ.
1.	2025 - 2026వ సం॥నకు ప్రజారోగ్య సామాన్లు సరఫరా చేయుటకు	100-00
2.	2025 - 2026వ సం॥నకు చేతిపంపు సామాన్లు సరఫరా చేయుటకు	100-00
3.	2025 - 2026వ సం॥నకు పిడబ్ల్యుఎస్. సామాన్లు సప్లయి చేయుట	100-00
4.	2025 - 2026వ సం॥నకు స్టేషనరీ సామానులు సప్లయి చేయుట	100-00
5.	2025 - 2026వ సం॥నకు టెండరు పద్ధతిపై స్వీపరుగా పనిచేయుటకు 7 పోస్టులు (1-4-2025 నుండి 31-3-2026 వరకు)	100-00
6.	2025 - 2026వ సం॥నకు టెండరు పద్ధతిపై ఎలక్ట్రీషియన్‌గా పనిచేయుటకు 1 పోస్టు (1-4-2025 నుండి 31-3-2026 వరకు)	50-00
7.	2025 - 2026వ సం॥నకు టెండరు పద్ధతిపై ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేయుటకు 1 పోస్టు (1-4-2025 నుండి 31-3-2026 వరకు)	50-00
8.	2025 - 2026వ సం॥నకు టెండరు పద్ధతిపై పిడబ్ల్యుఎస్ పంపు ఆపరేటర్‌గా పని చేయుటకు 1 పోస్టు (1-4-2025 నుండి 31-3-2026 వరకు)	50-00
9.	2025 - 2026వ సం॥నకు టెండరు పద్ధతిపై కంప్యూటర్ ఆపరేటర్‌గా పని చేయుటకు 1 పోస్టు (1-4-2025 నుండి 31-3-2026 వరకు)	50-00

గమనిక : గ్రామపంచాయతీ నిధులు సమృద్ధిగా ఉన్నప్పుడు CFMS ద్వారా మాత్రమే బిల్లులు చెల్లించబడును.

సం॥ బొల్లు అనిల్‌కుమార్, పంచాయితీ కార్యదర్శి,
గ్రామపంచాయితీ, సంగం జాగర్లమూడి.

గ్రామ పంచాయితీ కార్యాలయం, సుద్దపల్లి
టెండరు నోటీసు

ఆర్ ఓ సి నెం:06/2025 **తేదీ :21/03/2025.**

గుంటూరు జిల్లా , చేబ్రోలు మండలం , సుద్దపల్లి గ్రామపంచాయతీకి అవసరమైన ఈ క్రింది నుదహరించిన సేవలు చేయుటకు గాను, మరియు ఈ గ్రామ పంచాయతీకి అవసరమైన ఈ క్రింది సామాన్లు 2025 - 2026 ఆర్థిక సంవత్సరమునకు సప్లై చేయుటకు గాను , సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి . ఆసక్తి గలవారు వారి సీల్డ్ టెండర్లును ది. 30/03/2025వ తేదీ సాయంత్రం 3 గంటల లోపు ఈ క్రింది సంతకం దారునికి గాని, వారి అనుమతి పొందిన వారికి గాని,అందజేయవలసినదిగా కోరడమైనది . సకాలంలో రాని టెండర్లు , ధరావత్తులేని టెండర్లు స్వీకరించబడవు . ఇతర వివరములు ఈ కార్యాలయము పని వేళల యందు అడిగి తెలుసుకోవచును.

వ.నెం.	2025 - 2026 సంవత్సరమునకు చేయవలసిన పనుల వివరములు	ధరావత్తు రూ.
1)	2025 - 2026 వ సంవత్సరమునకు గాను గ్రామపంచాయతీకి అవసరమగు ప్రజారోగ్య సామాన్లు సరఫరా చేయుట.	రూ.100.00
2)	2025 - 2026 సంవత్సరమునకు గాను గ్రామపంచాయతీకి అవసరమైన ఎలక్ట్రికల్ సామాన్లు సరఫరా చేయుట.	రూ. 100.00
3)	2025 - 2026 వ సంవత్సరమునకు గాను గ్రామపంచాయతీకి అవసరమైన పి డబ్లియు ఎస్ సామాన్లు సరఫరా చేయుట.	రూ. 100.00
4)	2025 - 2026 సంవత్సరమునకు గాను గ్రామపంచాయతీకి అవసరమైన స్టేషనరీ సామాన్లు సరఫరా చేయుట.	రూ. 100.00
5)	టెండర్ పద్ధతిపై ది. 01-04- 2025 నుండి 31-03-2026 వరకు స్వీపర్లుగా పని చేయుటకు మొత్తం ఖాళీలు -01.	రూ. 50.00 (ఒక్కో పోస్టు.)
6)	టెండర్ పద్ధతిపై ది. 01-04- 2025 నుండి 31-03-2026 వరకు ఎలక్ట్రీషియన్ గా పనిచేయుటకు ఖాళీలు మొత్తం - 1.	రూ. 50.00
7)	టెండరు పద్ధతిపై ది. 01-04- 2025 నుండి 31-03-2026 వరకు పంపు ఆపరేటరుగా పనిచేయుటకు మొత్తం ఖాళీలు - 2.	రూ. 50.00 (ఒక్కో పోస్టు.)

సం॥ జి.శ్రీనివాసరావు, పంచాయితీ కార్యదర్శి,
గ్రామపంచాయితీ, సుద్దపల్లి.

లింక్ డాక్యుమెంట్ ఒరిజినల్ పోయినది
డాక్యుమెంట్ నెం. 4166/2001

క్రిష్ణ జిల్లా, ఎనికెపాడు, జయసాయి బృంద నివాస్, డోర్ నెం: 15-10 రు వాస్తవ్యులు అయిన గుంటకల సుబ్బరావు గారి కుమారుడు గుంటకల శివ ప్రసాద్, వయస్సు 37 సం॥లు వారి ద్వారా సంజాయిషి పొందిన పిమ్మట యావన్మందికి తెలియజేయునది ఏమనగా...

నా యొక్క క్లయింట్ గుంటకల శివప్రసాద్ ది. 20-03-2025 వ తేదిన గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం, ఆత్మకూరు గ్రామం స్థలం వద్ద నుంచి ఆత్మకూరు సెంటర్‌కి జీరాక్స్ నిమిత్తం బైకు పై వెళ్ళుచుండగా మార్గం మధ్యలో ఆత్మకూరు లోనే పోయినది. సదరు లింక్ డాక్యుమెంట్ నెం 4166/2001 ది.26-07-2001, తేదిన శ్రీ S.R.O. మంగళగిరి కార్యాలయం లో రిజిస్టర్ కాబడినది. సదరు డాక్యుమెంట్ కోసం ఎంత వెతికనను దొరకలేదు.

షెడ్యూలు:- గుంటూరు డి॥ మంగళగిరి సబ్-డి యిలాకా, మంగళగిరి మండలం, ఆత్మకూరు గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన ఆత్మకూరు గ్రామ డి.నెం.157 రు, య. 3.17 సెంట్ల మంజుమలే నాకు హక్కులు కలిగి ఈరోజున నేను మీకు విక్రయించి స్వాధీనపర్చిన ఆత్మకూరు గ్రామం. డోర్ నెం. 3-523రు నిర్మల కాన్వెంట్ తూర్పు వైపు గల ప్లాట్ నెం 24 కి ఖాళీ స్థలం హద్దులు:-

తూర్పు :- అ 15 లు వెడల్పు గల బజార్ హద్దు అ. 39.8 లు
దక్షిణం:- బిట్రా వీర నారాయణ వగైరాలు వారి భూమి హద్దు అ.40.0 లు
పడమర:- సయ్యద్ నసీముల్లా ఖాద్రి గారి నెం 13 ప్లాట్ హద్దు అ.39.8 లు
ఉత్తరం :- దాసరి ధనలక్ష్మి గారి ప్లాట్ నెం 23 హద్దు అ. 37.9 లు

ఈ హద్దుల మధ్య చ.గ.171 లు లేక చ.మీ. 143.64 ర్లు ఖాళీ నివేశన స్థలం మాత్రం.

కావున సదరు డాక్యుమెంట్ ఎవరికైనను దొరికినచో 10 రోజులలో ఈ క్రింది అడ్రెస్సనకు తెలియపరచ గలరు. అట్లు కానీ పక్షములో ఎవరైన ఏ విధమైన అన్యాక్రాంతము చేసినచో మెము తీసుకొను చర్యలకు మీరే బాధ్యులు.

బుల్లా చందు, B.Tech, B.L.
బుల్లా రమేష్ బాబు, B.A., L.L.B
అడ్వకేట్ & నోటరి,
గవర్నమెంట్ అఫ్ ఆంధ్రప్రదేశ్
డోర్ నెం:5-517, రాజీవ్ సెంటర్,
మంగళగిరి, **మంగళగిరి, గుంటూరు జిల్లా,**
తేది:27-03-2025 సెల్ : **9394076578**

బహిరంగ ప్రకటన

గుంటూరు జిల్లా, తాడేపల్లి మండలం, ఇప్పటం గ్రామం, డోర్ నెం 2-73/2 నివాసి అయిన మున్నంగి శంకర్ రెడ్డి గారి కుమారుడు మున్నంగి శ్రీకాంత్ రెడ్డి వయస్సు 36 సం॥లు, గారి ద్వార సంజాయిషి పొందిన పిమ్మట యావన్మందికి తెలియజేయునది ఏమనగా...

నా క్లయింట్ అయిన మున్నంగి శ్రీకాంత్ రెడ్డి గారికి వారి తాతయ్య అనగా నా తండ్రి గారి తండ్రి గారు అయిన ఇప్పటం నివాసి మున్నంగి వెంకట రెడ్డి గారి కుమారుడు మున్నంగి క్రిష్ణారెడ్డి గారు ది.25-07-2017 తేదిన వీలునామా వ్రాసినారు. మరియు డాక్యుమెంట్ ద్వారా కూడా స్థిరాస్తులను వ్రాసినారు. డాక్యుమెంట్ నెం BOOK III 112/2017 ద్వారా సంక్రమించియున్నది. మున్నంగి క్రిష్ణారెడ్డి తండ్రి. మున్నంగి వెంకటరెడ్డి ది.08-12-2023 న మరణించినారు. నా క్లయింట్ అయిన మున్నంగి శ్రీకాంత్ రెడ్డి గారికి వారి తాతయ్య గారు వ్రాసి యిచ్చిన ఆస్థి వివరాలు:- గుంటూరు జిల్లా, తాడేపల్లి మండలం, ఇప్పటం గ్రామంలో సర్వే నెం: 80-B య.0.68 సెంట్లును, సర్వే నెం: 80-B య.0.50 సెంట్లును, మొత్తం వెరసి: య. 1.18 సెంట్స్ మాత్రమే సదరు భూమి నా క్లయింట్ మున్నంగి శ్రీకాంత్ రెడ్డి తండ్రి. మున్నంగి శంకర్ రెడ్డి గారి హక్కు భుక్తములోనే ఉన్నది. నా క్లయింట్స్ సదరు ఆస్తిని వెబ్ ల్యాండ్ అడంగల్ నందు నమోదు చేయించుటకు గాను శ్రీయుత తాడేపల్లి మండల తహసీల్దారు వారికి అర్జీ దాఖలు పరిచినారు. సదరు ఆఫీసు వారు పేపర్ ప్రకటన కోరగ ప్రకటించడమైనది.

ఈ షెడ్యూలు ఆస్తి పై వెబ్ ల్యాండ్ అడంగల్ నమోదు విషయమై ఎవరికైనా అభ్యంతరములు ఉన్నచో నేటినుండి 7 రోజులలోపు తగు ఆధారాలతో వ్రాతపూర్వకముగా ఈ దిగువ అడ్రస్‌కు రిజిస్టర్ పోస్టు, తిరుగు రశీదు ద్వారా తెలియపరచగలరు. లేని యెడల సదరు ఆస్తిని వెబ్ ల్యాండ్ అడంగల్ నందు నమోదు విషయమై అభ్యంతరములు ఎవరికిని లేవని తీర్మానించ బడును. గడువు అనంతరం వచ్చే అభ్యంతరములు, వగైరాలు నా క్లయింట్స్ గానీ, సదరు ఆస్తిని గానీ బైండ్ చేయజాలవు.

బుల్లా చందు, B.Tech, B.L.
బుల్లా రమేష్ బాబు, B.A., L.L.B
అడ్వకేట్ & నోటరి,
గవర్నమెంట్ అఫ్ ఆంధ్రప్రదేశ్
డోర్ నెం:5-517, రాజీవ్ సెంటర్,
మంగళగిరి, **మంగళగిరి, గుంటూరు జిల్లా,**
తేది:27-03-2025 సెల్ : **9394076578**

అన్యాయన్ని కలెక్టర్, ఎమ్మెల్యేకు విన్నవించినా నిర్లక్ష్యం

8వ రోజుకు మున్సిపల్ కార్మికుల సమ్మె

కార్మికుల సమ్మె శిబిరంలో మాట్లాడుతున్న హనుమంతరెడ్డి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మున్సిపల్ కార్మికులుగా ఆరేళ్ల నుండి చేస్తున్న వారికి జీతాలు సరిగా ఇవ్వకపోగా అడిగిన వారిపై వివక్ష దారుణమని సిఐటియు పల్నాడు జిల్లా అధ్యక్షులు కె.హనుమంతరెడ్డి అన్నారు. పని చేసిన రోజులకు జీతంతోపాటు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం 8వ రోజుకు చేరుకుంది. సమ్మె శిబిరాన్ని సందర్శించిన హనుమంతరెడ్డి మాట్లాడుతూ కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో సైతం ప్రాణాలను పణంగా పెట్టి కార్మికులు పని చేశారని, మున్సిపల్ అధికారులు చెప్పిన అన్ని విధులూ నిర్వహించారని అన్నారు. 40 మంది కార్మికుల ఆప్కాస్‌లో గత ఐదేళ్లుగా పేర్లు నమోదైనా బదిలీ కార్మికులంటూ సగం నెల జీతమే ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. సమస్యలపై కలెక్టర్, ఎమ్మెల్యేకు కార్మికులు విన్నవించినా నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. మిగతా కార్మికులతో పాటు పిఎఫ్, ఇఎస్ఐ మినహాయిస్తున్నా వారితో పాటు వేతనాలు ఇవ్వాలని అడిగితే మున్సిపల్ అధికారులు బెదిరింపులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. పట్టణ పరిధి పెరిగినా కార్మికుల సంఖ్య పెంచకపోవడంతో పని భారం ఎక్కువైందని తెలిపారు. కార్మికుల సంఖ్యను పెంచి కనీస వేతనం రూ.21 వేలు ఇవ్వాలన్నారు. సమస్యలను పరిష్కరించేంత వరకూ ఆందోళన కొనసాగుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో నాయకులు జీవరత్నం, వీరకుమార్, నరసింహారావు, కృపారావు, సమాధానం, ఇంద్రయ్య, జె.శ్రీను, దేవదానం, వీరయ్య, రాజు, ఖాదర్ బాషా, సాంబయ్య, జగన్నాథం, సాల్మన్, నాగరాణి, మల్లేశ్వరి, వీరమ్మ, లత, నాగమణి, సెల్మి పాల్గొన్నారు.

ప్రభుత్వం స్పందించకుంటే సమ్మె

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ వర్కర్స్ కాలనీ బ్రహ్మానందరెడ్డి నగర్‌లో కంపా వీరమ్మ అధ్యక్షతన గురువారం సమావేశం నిర్వహించారు. మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షులు వి.చంద్రకళ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో కార్మికులపై పని భారంతోపాటు రాజకీయ వేధింపులు పెరిగాయని అన్నారు. 20 ఏళ్ల నుండి నుంచి పని చేస్తున్న కాంట్రగుంట మేరమ్మను అకారణంగా తొలగించారని, ఆమెను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కరోనా సమయం నుండి పనిచేస్తున్న ఐదుగుర్ని ఆప్కాస్‌లో చేర్చాలని, రూ.21 వేల జీతం ఇవ్వాలని కోరారు. సబ్బులు, యూనిఫామ్, చెప్పులు, నూనెలు వెంటనే ఇవ్వాలని, పనిముట్లను రిపేరు చేయించాలని, పండగ సెలవులు, క్యాజువల్ లీవులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలపై వచ్చేనెల ఒకటిన రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు ర్యాలీలు చేస్తామని, 10 తేదీన చలో విజయవాడ నిర్వహిస్తామని, అప్పటికీ ప్రభుత్వం స్పందించకుంటే సమ్మెకూ వెనకాడబోమని అన్నారు. సమావేశంలో సిఐటియు మండల కార్యదర్శి టి.శ్రీనివాసరావు, సిహెచ్.సునీత, కె.కొండలు, యు.రామారావు, బి.రామారావు, సేవరమ్మ, పార్వతి, అనంతలక్ష్మి, అంకారావు, డి.లక్ష్మి పాల్గొన్నారు.

కార్మికుల సమావేశంలో మాట్లాడుతున్న చంద్రకళ

వినుకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా మీసాల శ్రీనివాసరావు

ప్రజాశక్తి - వినుకొండ

వినుకొండ బార్ అసోసియేషన్ నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. మొత్తం 103 ఓట్లు ఉండగా 93 పోలయ్యాయి. నూతన అధ్యక్షునిగా మీసాల శ్రీనివాసరావు, కార్యదర్శిగా పఠాన్ గౌస్ మొహిద్దిన్ ఖాన్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా పివి రమణారెడ్డి, సహాయ కార్యదర్శిగా నీలం శేఖర్‌బాబు, కోశాధికారి వరగాని శివశంకర్‌బాబు ఎన్నికయ్యారు. వినుకొండలో నూతన కోర్టు తీసుకురావడానికి కమిటీ కృషి చేస్తుందని నూతన అధ్యక్షులు అన్నారు.

కొండాయపాలెం ఉపసర్పంచ్‌గా తురిమెళ్ల త్రివేణి

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలోని కొండాయపాలెం ఉపసర్పంచ్ ఎన్నికను రిటర్నింగ్ అధికారి కె.రత్నబాబు పర్యవేక్షణలో గురువారం నిర్వహించినట్లు ఈఓపిఆర్డి ఎన్.రత్నం తెలిపారు. పంచాయతీలో 8 మంది వార్డు సభ్యులు ఉండగా చేతులెత్తే పద్ధతిలో ఎన్నిక ప్రక్రియ చేపట్టగా 8వ వార్డు సభ్యురాలైన తురిమెళ్ల త్రివేణి ఎన్నికైనట్లు తెలిపారు.

అవకాశాల కోసం కళాకారుల వినతి

ప్రజాశక్తి-ఈపూరు

కళాకారులు దుర్భర స్థితిలో మగ్గుతున్నారని, అంతరించిపోతున్న కళలను బతికించుకోవడానికి ప్రభుత్వం సహకరించాలని గుమ్మడి కళాపీఠం వ్యవస్థాపకులు గుమ్మడి వెంకటేశ్వర్లు అన్నారు. ఈ మేరకు తహశీల్దార్ ఎ.నళినికి కళాకారులు గురువారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కళాకారులకు కాలనీ ఏర్పాటు చేయాలని, డీజేల ద్వారా వచ్చే శబ్ద కాలుష్యాన్ని నియంత్రిస్తూ చెతివృత్తుల కళాకారుల ప్రదర్శనలను ప్రోత్సహించాలని అన్నారు. సాంస్కృతిక విభాగ నిధులు కళాకారులకు దక్కేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. దేవాలయాల్లో మేళ, తాళాలు వాయించే కళాకారులను దేవదాయ శాఖ ప్రోత్సహించాలని కోరారు. కార్యక్రమంలో డి.నాగేశ్వరరావు, సుబ్రహ్మణ్యం, సిహెచ్.హనుమంతు, పూర్ణ, వెంకటరావు, డి.ఏకేరు, వి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జాతీయ చెస్ టోర్నీలో ఎన్ఇసి విద్యార్థిని

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఢిల్లీలో ఇటీవల నిర్వహించిన 52వ సీనియర్ నేషనల్ క్యారమ్స్ ఛాంపియన్‌షిప్‌లో టోర్నీలో నరసరావుపేట పట్టణంలోని నరసరావుపేట ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన బి.నవ్య ఆంధ్రప్రదేశ్ జట్టుకు ప్రాతినిధ్యం వహించినట్లు

ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్లు తెలిపారు. నవ్యను కళాశాల ఛైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు, వైస్ ఛైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి, సెక్రటరీ మిట్టపల్లి రమేష్, ఏఓ ఐనవోలు శ్రీధర్, సిఎస్సి విభాగాధిపతి డాక్టర్ ఎస్.ఎన్. తిరుమలరావు, పీడీ ఎల్.కృష్ణారెడ్డి, ఎన్.ఆంజనేయులు పి.విజయ కుమార్ అభినందించారు.

అచ్చంపేట ఎంపిపీగా భూక్య సీతమ్మ భాయ్

టిడిపిలోకి 10 మంది ఎంపిటీసీలు

ప్రజాశక్తి అచ్చంపేట

అచ్చంపేట ఎంపీపీగా భూక్య సీతమ్మ భాయ్ ఎన్నికయ్యారు. ఉత్కంఠ పరిస్థితుల నేపథ్యంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎన్నిక నిర్వహించారు. మొత్తం 17 ఎంపిటిసి స్థానాలకుగాను గత స్థానిక ఎన్నికల్లో 16 మంది వైసిపి, ఒకరు టిడిపి నుండి గెలిచారు. వైసిపి ఎంపిటిసిల్లో ఒకరు మరణించగా మొత్తం 16 మంది సభ్యులు గురువారం ఉదయం 11 గంటలకు ఎన్నికకు హాజరుకావాలని ఎంపీడీవో కోయ శ్రీనివాసరావు ప్రకటించారు. ఈ నేపథ్యంలో 10 మంది వైసిపి ఎంపిటీసీలు అనూహ్యంగా ఎమ్మెల్యే సమక్షంలో టిడిపిలో చేరారు. మిగతా ఆరుగురు గైర్హాజరవడంతో ఎడిఎ హనుమంతరావు రిటర్నింగ్ అధికారిగా ఎంపిపిని చేతులెత్తే పద్ధతి ద్వారా ఎన్నుకున్నారు. డీఎస్పీ హనుమంతరావు ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఎన్నిక ధ్రువపత్రం అందుకుంటున్న సీతమ్మభాయ్

500 ఎకరాల్లో రిలయన్స్ గ్రీన్ ఎనర్జీ

అచ్చంపేట మండలంలో కంచుబోడు తండా, జడపల్లిమోటీ తండా కుంటిమద్ది, గింజుపల్లి ఎస్టీ గ్రామాలను రూ.30 కోట్ల నిధులతో మోడల్ ఎస్టీ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. ఎంపిపి ఎన్నిక సందర్భంగా అచ్చంపేటకు వచ్చిన ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఎంపిటిసిలు అభివృద్ధి పనులను చూసి టిడిపిలో చేరగా కిడ్నాప్ చేశారంటూ వైసిపి నాయకులు ఆరోపించటం హాస్యాస్పదమన్నారు. గతంలో స్థానిక ఎన్నికల్లో నామినేషన్ కూడా వేయనీయకుండా చేశారని అన్నారు. అచ్చంపేట మండలంలో 500 ఎకరాల్లో రిలయన్స్ కంపెనీతో గ్రీన్ ఎనర్జీ ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో టిడిపి మండల కన్వీనర్ ఎన్.ఆశీర్వాదం, ఎం.గిరిబాబు పాల్గొన్నారు.

నేడు భవన నిర్మాణ కార్మికుల రాష్ట్ర సదస్సు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కారాన్ని డిమాండ్ చేస్తూ విజయవాడ ధర్నా చౌక్‌లో శుక్రవారం నిర్వహించే సదస్సు జయప్రదం కోసం ఎపి భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో నరసరావుపేటలోని పని ప్రదేశాల్లో గురువారం ప్రచారం చేపట్టారు. సంఘం జిల్లా అధ్యక్షులు ఎ.ప్రసాదరావు మాట్లాడుతూ చంద్రబాబు ఇచ్చిన హామీ ప్రకారం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టాన్ని పునరుద్ధరించాలన్నారు. కార్మికుల సంక్షేమ పథకాలను నిలుపుదల చేస్తూ వైసిపి తెచ్చిన మెమో నెంబర్ 1214ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉచిత ఇసుక, సంక్షేమ పథకాలు అమలు హామీలను కూటమి ప్రభుత్వం ఇప్పటికీ నెరవేర్చలేదన్నారు. పెండింగ్‌లో ఉన్న క్లెయిములను పరిష్కరించాలని, సంక్షేమ బోర్డు నిధులను బోర్డుకు తిరిగి జమ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కొమ్ముల సురేష్, ఆంజనేయులు పాల్గొన్నారు.

బగ్గి వెంకటేశ్వర్లుకు ఘన నివాళి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సిపిఎం నాయకులు, రైతు సంఘం మండల అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహించిన బగ్గి వెంకటేశ్వర్లు సంస్మరణ సభ కందులవారిపాలెంలో గురువారం జరిగింది. సభకు సిపిఎం సత్తెనపల్లి మండల కార్యదర్శి పి.మహేష్ అధ్యక్షత వహించగా చిత్రపటానికి పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్, రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు గద్దె చలమయ్య పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం విజయ్‌కుమార్, చలమయ్య మాట్లాడుతూ క్రమశిక్షణ కలిగిన కమ్యూనిస్టు కార్యకర్తగా తుది శ్వాస విడిచే వరకు పని చేశారని, కందులవారిపాలెం గ్రామ శాఖ కార్యదర్శిగా పార్టీ అభివృద్ధికి కృషి చేశారని చెప్పారు. ఇళ్ల పట్టాలు, వృద్ధాప్య పింఛను, తాగునీరు, విద్యుత్, చేనేత కార్మికులు, వ్యవసాయ కూలీలు, కార్మికుల తదితర అనేక సమస్యలపై జరిగిన పోరాటాల్లో చురుగ్గా పాల్గొన్నారని చెప్పారు. ప్రతి కార్యక్రమంలోనూ ఎర్ర చొక్కా ధరించి ఎర్రజెండా పట్టుకొని ముందు వరసలో నిలబడేవారని చెప్పారు. ఢిల్లీలో జరిగిన రైతుల ఆందోళనలలోనూ పాల్గొన్నారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజానాట్య మండలి నాయకులు దుగ్గి నాగేశ్వరరావు, ఆధ్వర్యంలో చిన్నారుల కోలాటం ప్రదర్శనతోపాటు అభ్యుదయ గేయాలను ఆలపించారు. సభలో సిపిఎం నాయకులు జి.బాలకృష్ణ, జి.రజిని, జి.ఉమశ్రీ, డి.విమల, ఆర్.పూర్ణచంద్రరావు, ఎం.నరసింహారావు, బి.రామారావు, సిహెచ్.లక్ష్మీనారాయణ, వెంకటనారాయణ, సత్యవతి, వెంకయ్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న విజయ్‌కుమార్

రీసర్వే, రేషన్ పంపిణీపై జెసి సమీక్ష

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రీసర్వే, సివిల్ సప్లయీస్, ఇతర అంశాలపై అధికారులతో నరసరావుపేటలోని కలెక్టరేట్ నుండి పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గురువారం సమీక్షించారు. రీసర్వేను రైతుల సమక్షంలోనే చేయాలని, కొలతలు, హద్దు రాళ్లు, వేయాలని చెప్పారు. రెవెన్యూ విషయాల్లో ఇబ్బందులుంటే వెంటనే విషయాన్ని ఆర్డీఓ, తహశీల్దార్, ఏడి సర్వేయర్‌తో చర్చించాలని చెప్పారు. ప్రతి నెలా 1-20 తేదీల్లో పంపిణీ చేయాలని, సరుకులు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని చెప్పారు.

ప్రశాంతంగా ముగిసిన ఉప ఎన్నికలు

రిటర్నింగ్ అధికారుల నుండి నియామక పత్రాన్ని అందుకుంటున్న ఎంపీపీ

దుగ్గిరాల ఎంపిపిగా జబీన్ ఏకగ్రీవం

ఎన్నికకు దూరంగా వైసిపి

ప్రజాశక్తి - దుగ్గిరాల

దుగ్గిరాల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులుగా తెలుగుదేశం పార్టీ కి చెందిన షేక్ జబీన్ ఏకగ్రీ వంగా ఎన్నికయ్యారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఆమెను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 2021లో జరిగిన ఎంపిటీసీ సభ్యుల ఎన్నికలలో రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేకెత్తించిన ఈ సంఘటన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఎన్నికతో ముగిసినది. ఆ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి 9 తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇచ్చిన జనసేన పార్టీ ఒక స్థానం గెలిచి మొత్తం 18 స్థానాల్లో పది స్థానాలు కైవసం చేసుకుంది. అయినప్పటికీ టిడిపి అభ్యర్థి షేక్ జబీన్‌కు బీసీ సర్టిఫికెట్ జారీ చేయటానికి అప్పటి తాసిల్దార్ నిరాకరించారు. దీనితో ఎనిమిది స్థానాలు గెలిచిన వైఎస్ఆర్సిపి అభ్యర్థి ఎంపీపీగా ఆ పదవి చేపట్టారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వైఎస్సార్ పీ అభ్యర్థి ఎంపీపీ పదవికి రాజీనామా చేశారు. అప్పటినుండి షేక్ జబీన్ ఇన్చార్జి ఎంపీపీగా కొనసాగుతున్నారు. ప్రస్తుత తాసిల్దార్ టిడిపి అభ్యర్థికి బీసీ సర్టిఫికేట్ జారీ చేశారు దీనితో బిసి మహిళకు రిజర్వ్ చేయబడిన ఈ పదవి జబీన్ కు దక్కినది. డ్వామా పీడీ పీవో శంకర్ రిటర్నింగ్ అధికారిగా ఏకగ్రీవ ఎన్నిక నిర్వహించారు. వైసిపి అభ్యర్థులు ఎవరు కూడా హాజరు కాలేదు. తెలుగుదేశం పార్టీ నాయకులు పోతినేని శ్రీనివాసరావు నందం అబద్దయ్య గూడూరు వెంకటరావు కేశినేని శ్రీఅనిత వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్ తదితరులు ఆమెను అభినందించారు.

కో-ఆప్షన్ సభ్యునిగా జానీబాష ఏకగ్రీవం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

తెనాలి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కో ఆప్షన్ సభ్యుని ఎన్నిక ఏకగ్రీవమయ్యింది. గురువారం తెనాలి మండల కార్యాలయంలో నిర్వహించిన ఎన్నికల ప్రక్రియలో తేలప్రోలు గ్రామానికి చెందిన సయ్యద్ జానీ భాష ఒక్కరే నామినేషన్ దాఖలు చేశారు. ఈ మేరకు నామినేషన్ పత్రాలను ప్రిసైడింగ్ అధికారి ఉదయ్ కుమార్ కు అందజేశారు. ఉదయం 10 గంటలకు ఒక్క నామినేషన్ రావడంతో జానీ బాషా ను మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయినట్లు ప్రిసైడింగ్ అధికారి ఉదయ్ కుమార్ ధ్రువపత్రం అందజేశారు. ఎంపిపి ధర్మరాజుల చెన్నకేశవులు, మాజి ఎంపిపి చెన్నుబోయిన శ్రీనివాసరావు, ఎంపిటిసి షేక్ ఇలియాజ్, తేలప్రోలు సర్పంచ్ షేక్ బాషా జానీబాష ను అభినందించారు. అనంతరం తెనాలి మాజీ శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జనీబాషాను తన పార్టీ కార్యాలయంలో సన్మానించారు. కార్యక్రమంలో షేక్ ముజీబ్, జాన్, పఠాన్ ఖాసీం ఖాన్, దోసపాటి నాగదేవిక, తదితరులు పాల్గున్నారు.


జానీబాషాను అభినందిస్తున్న మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

బ్రాహ్మణకోడూరు ఉపసర్పంచ్‌గా నాగమల్లేశ్వరరావు

ప్రజాశక్తి - చేబ్రోలు

పొన్నూరు మండల పరిధిల బ్రాహ్మణకోడూరు ఉపసర్పంచ్‌గా నాగమల్లేశ్వరరావు ఎన్నికయ్యారు. ఎన్నిక ప్రక్రియ ఎంపీడీఓ జి. చంద్రశేఖర్ పర్యవేక్షణలో గురువారం జరిగింది. గ్రామ ఉప సర్పంచ్‌గా మూడవ వార్డు సభ్యుడైన ఓసూరి నాగమల్లేశ్వరరావు పేరును ఒకటవ వార్డు సభ్యుడైన కొల్లూరి కోటేశ్వరరావు ప్రతిపాదించగా ఆరవ వార్డు సభ్యుడైన కేశాని సాంబశివరావు బలపరిచాడు. ఉప సర్పంచ్ ఎన్నికకు వేరే నామినేషన్ రానందున బ్రాహ్మణ కోడూరు ఉప సర్పంచ్ గా ఒసూరి నాగమల్లేశ్వ రరావు ఎన్నికైనట్లు ఎంపీడీఓ చంద్రశేఖరరావు ప్రకటించారు. అనంతరం ఎన్నిక ధ్రువీకరణ పత్రం అందజేసి ఉప సర్పంచ్ గా నాగమల్లేశ్వరరావు చేత ఎంపీడీఓ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ ఓసూరి నాగ మల్లేశ్వరరావు మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో అవకాశం కల్పించిన ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, సీనియర్ నాయకులు రామినేని శ్రీనివాస రావు, సర్పంచ్ కొర్నెపాటి అశోక్ కుమార్, వార్డు సభ్యులకు రుణపడి ఉంటానని అన్నారు.

నియామక పత్రాన్ని అందుకుంటున్న నాగమల్లేశ్వరరావు

శ్రీరంగపురం ఉపసర్పంచిగా నాగమ్మ

ప్రజాశక్తి - చేబ్రోలు

మండలంలోని శ్రీరంగపురం గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ పదవికి ఒకటవ వార్డు మెంబరు పోతురాజు నాగమ్మ ఎన్ని అయ్యారు. ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి మరియు ఈ ఓ పి ఆర్ డి టి ఉషారాణి తెలిపారు. గురువారం జరిగిన ఉప సర్పంచ్ ఎన్నిక ప్రక్రియలో గ్రామంలో మొత్తం 8 మంది సభ్యులకు గాను 6 గురు ఉప సర్పంచ్ ఎన్నికల్లో పాల్గొన్నారు. పాల్గొన్న అందరి వార్డు సభ్యులు, గ్రామ సర్పంచ్ మద్దతుతో గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్‌గా నాగమ్మను ప్రకటిస్తూ ప్రిసైడింగ్ అధికారి పోతురాజు నాగమ్మకు ఎన్నికల ధ్రువపత్రం అందజేశారు.

నియామక పత్రాన్ని అందుకుంటున్న నాగమ్మ

యంత్రాల వినియోగంతో తగ్గిన పనులు

సిపిఎం ప్రజా చైతన్య యాత్రకు తెలిపిన కూలీలు

ప్రజాశక్తి - కొల్లిపర

మాగాణిసాగులో వెదపద్ధతి మిషన్ల కారణంగా కూలి పనులు తగ్గిపోయాయని కొల్లిపర దళిత వాడ ప్రజలు ప్రజా చైతన్య యాత్రలో బృందానికి తెలిపారు. గురువారం ప్రజా చైతన్య యాత్రలో భాగంగా కొల్లిపరలోని దళితవాడ బీసీ కాలనీల్లో సిపిఎం ప్రతినిధి బృందం పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా గోళ్ళ జోగయ్య మాట్లాడుతూ వరి నాట్లు కోతలు, కలుపుల వలన సంవత్సరంలో సుమారు 300 రోజులు పనులు దొరికేవని, ప్రస్తుతం మిషనరీ కారణంగా 150 రోజులు కూడా పనులు దొరకని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కంచర్ల రవితేజ మాట్లాడుతూ తాపీ పనులు నెలకు 20 రోజులు కూడా దొరకటం లేదని తద్వారా కుటుంబ పోషణ కష్టంగా మారిందని వాపోయాడు దళితవాడలో సైడ్ కాలువ లేకపోవడం వల్ల ఎక్కడి మురుగు అక్కడ ఆగిపోయి దోమల బాధ ఎక్కువైందని ఇప్పటికైనా పంచాయతీ వారు సైడ్ కాలువలు నిర్మించాలని పేర్కొన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు ములకా శివ సాంబిరెడ్డి, సిఐటియు మండల కార్యదర్శి కోటా చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

114వ రోజుకు ఎసిసి కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి-తాడేపల్లి

ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు తమకు న్యాయంగా రావలసిన బకాయిల కోసం చేస్తున్న దీక్షలు గురువారం నాటికి 114 రోజులు చేరుకున్నాయి. దీక్షలో సిహెచ్ పిచ్చయ్య, ఎం సుబ్బారావు, జి కొండ, బి సూర్యప్రకాశ్రావు, బి నవనీతం కూర్చున్నారు, దీక్షలను సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్, కే ఆదినారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పును అమలు జరపవలసిన బాధ్యత ప్రభుత్వం, అధికారులపై ఉందని చెప్పారు. ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం ఆశీర్వాదం, బి దానయ్య, డి మాణిక్యరావు, ఎం గురవయ్య, వై సాంబశివరావు, వి నాగమల్లేశ్వరరావు, శివకుమారి, ఈ సారమ్మ, టి దుర్గా భవాని, డి బేబి మా, ఎం అంకమ్మ పాల్గొన్నారు.

గుంటూరు వైస్ ఎంపిపిగా కాకాని రమేష్

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు రూరల్ మండల పరిషత్ ఉపాధ్యక్షులుగా వైసిపికి చెందిన వెంగళాయపాలెం ఎంపిటిసి-1 కాకాని రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిపి, ఉపాధ్యక్ష పదవులుకు గురువారం నిర్వహించిన ఎన్నికల్లో భాగంగా గుంటూరు రూరల్ మండలంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యక్ష పదవికి ప్రత్యేక సమావేశం నిర్వహించి నూతన ఉపాధ్యక్షుడిని ఎన్నుకున్నారు. మండల ప్రత్యేకాధికారి, వజ్రశ్రీ ఎన్నికల అధికారిగా వ్యవహరించి ఎన్నికల ప్రక్రియ పూర్తి చేశారు. మొత్తం ఏడుగురు సభ్యులకు గాను వైసిపికి చెందిన రమేష్‌పాటు, ఎంపిపి ఇ.పద్మావతి, దర్శి సుజాత, పులగం దివ్య హాజరయ్యారు. దీంతో వైసిపికి సరిపడా మెజారిటీ వచ్చింది. ఎంపిపి ఇంటూరి పద్మావతి రమేష్ పేరును ప్రతిపాదించగా గొర్లవారిపాలెం ఎంపిటిసి దర్శి సుజాత బలపరిచారు. ఒకే నామినేషన్ దాఖలు అవటంతో ఏకగ్రీవంగా గెలుపొందినట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. అనంతరం కాకాని రమేష్‌కు ఎన్నికల అధికారి ధృవీకరణ పత్రం అందజేశారు. ఎన్నికల నిర్వహణ కార్యక్రమంలో ఎంపిడిఒ బండి శ్రీనివాసరావు, విస్తరణాధికారి శ్రీనివాసరావు, ఏఒ విద్యాసాగర్ పాల్గొన్నారు. కాగా వైసిపికి చెందని వెంగళాయపాలెం ఎంపిటిసి -2 ఉడత భూలక్ష్మి, చల్లావారిపాలెం ఎంపిటిసి ఇండిపెండెంట్ పి.నాగరాజు, జొన్నల గడ్డ జనసేన ఎంపిటిసి జి.భూలక్ష్మి హాజరు కాలేదు. ఎన్నికల అనంతరం కాకాని రమేష్‌కు ఎంపిపి ఇంటూరి పద్మావతి, వైసిపి నాయకులు ఇంటూరి అంజిరెడ్డి, మెట్టు వెంకటప్పారెడ్డి, బొకేతో అభినందించారు. ప్రత్తిపాడు వైసిపి ఇన్‌చార్జి బలసాని కిరణ్‌కుమార్ తన కారాలయంలో అభినందించారు.

కాకాని రమేష్‌ను అభినందిస్తున్న ఎంపిపి, వైసిపి నాయకులు

తాడేపల్లిలో సిపిఎం నాయకులకు వినతి పత్రం ఇస్తున్న మహిళలు

మద్యం దుకాణాన్ని తొలగించాలని వినతి

ప్రజాశక్తి- తాడేపల్లి

ఉండవల్లి సెంటర్స్ సమీపంలోని తాడేపల్లి మెయిన్ రోడ్ పక్కన ఏర్పాటు చేసిన వైన్ షాపును తొలగించాలని స్థానిక మహిళలు డిమాండ్ చేస్తున్నారు. గురువారం సిపిఎం, సిపిఐ, వైసిపి, టిడిపి, జనసేన పార్టీల నాయకులకు వినతి పత్రాలు ఇచ్చి మద్దతు కోరారు. అలాగే తాడేపల్లి సిఐ, ఎంఆర్ఓ, ఎక్సైజ్ ఎస్సై, లకు కూడా అర్జీలు అందజేశారు. వైన్ షాప్ వల్ల తమ ఇళ్ళ ముందు భాగం మందుబాబులకు అడ్డాగా మారిందని వాపోయారు. ఇళ్లలోనుండి మహిళలు బయటకు రావాలంటే భయాందోళనలకు గురవుతున్నామని చెప్పారు. పగలు రాత్రి తేడా లేకుండా అర్ధరాత్రి దాకా మందుబాబులు చిందులతో ఆ ప్రాంతమంతా ఇబ్బందికరంగా తయారైందని చెప్పారు. మెయిన్ రోడ్ వైన్ షాప్ ఏర్పాటు చేసిన దగ్గర సింగిల్ రోడ్డు గా ఉండటంతో నిత్యం ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుందని తెలిపారు. వైన్ షాప్ లో మందు కొనుగోలు చేసిన వాడు రోడ్డు మీద తాగి, నిషా ఎక్కువై మలమూత్రాలు కూడా ఇళ్ళ ముందే వదిలేస్తు న్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గొడవలు బడి అరుపులు కేకలతో ఆ ప్రాంతమంతా దద్దరిల్లిపోతుందని మహిళలు అసంతప్తి వ్యక్తం చేస్తున్నారు. హాస్పిటల్, ప్రభుత్వ పాఠశాల, ప్రార్థన మందిరం మందిరం సమీపంలోని వైన్ షాప్ ఏర్పాటు చేయడం పట్ల స్థానిక మహిళలు అసంతప్తి వ్యక్తం చేస్తున్నారు. చివరకు మంచినీళ్లు పట్టుకునే పబ్లిక్ టాపుల వద్ద కూడా మందు బాబులు తాగి వదిలేసిన సీసాలు దర్శనమిస్తు న్నాయని వాపో యారు. ప్రజలందరికీ ఇబ్బందికరంగా ఉన్న వైన్ షాపును ఇక్కడి నుంచి తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. కార్యక్రమంలో వి రామకృష్ణ, మణికొండ డాంగే, ఉమా మహేశ్వరి, టి రాజేంద్ర బాబు, సుధా, వి జగదీశ్వరి, వి సుధా రాణి, సత్యవతి, శ్రీదేవి, కే సంగమ్మ, జి చైతన్య, టి శేషరత్నం పాల్గొన్నారు.

టోల్ ఛార్జీల భారాన్ని తగ్గించాలని నిరసన

ప్రజాశక్తి - మంగళగిరి

కాజ టోల్గేట్ టాటా మ్యాజిక్ లకు నెలవారి పాసులు తొలగించి, ప్రతి ట్రిప్పుకు డబ్బులు చెల్లించే విధానం ప్రవేశపెట్టి, చార్జీలు పెంచడం వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నామని శ్రీ లక్ష్మీనరసింహ టాటా మ్యాజిక్ ఓనర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు గట్టెం నవీన్ కుమార్, నాయకులు అన్నారు. స్థానిక రాయల్ గ్యాస్ కంపెనీ రోడ్డులోని స్టాండ్ లో గురువారం నవీన్ కుమార్, నాయకులు మాట్లాడారు. నియోజకవర్గంలో సుమారు 200 కుటుంబాలు టాటా మ్యాజిక్ వాహనాలు నడుపుకుంటూ జీవనం గడుపుతున్నారన్నారు. 12 సంవత్సరాల నుంచి నెలకు 150 రూపాయలు టోల్ చార్జీలు చెల్లించే వాళ్లమన్నారు. గత ఏడాది నవంబర్ నుంచి నెలవారి విధానాన్ని రద్దు చేశారన్నారు. టోల్ ప్లాజా దాటిన ప్రతిసారి 80 రూపాయలు చెల్లించే విధానం ప్రవేశపెట్టారన్నారు. ఈఎంఐలు, ఇన్సూరెన్స్, టాక్స్ లు, వాహన రిపేర్లతోపాటు టోల్ చార్జీలు కూడా భారీగా పెంచడం వల్ల ఆర్థిక భారంతో వర్కర్ల జీవితాలు అగమ్యగోచరంగా మారాయన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు తమ సమస్యను పరిష్కరించి, పాత విధానంలోనే టోల్ చార్జీలు వసూలు చేయాలని వారు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి హనుమంతరావు, యూనియన్ నాయకులు రాము, జి శ్రీను, రామకృష్ణ, వెనిగళ్ళ సాయికుమార్, ఎన్ ఆనందకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలియజేస్తున్న టాటామ్యాజిక్ వాహన యజమానులు, వర్కర్స్

స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జూలకంటి

టీడీపీ జెండా దిమ్మె ఏర్పాటుకు ఎమ్మెల్యే స్థల పరిశీలన

ప్రజాశక్తి - వెల్దుర్తి

వెల్దుర్తి మండల కేంద్రంలోని ఆర్టీసి బస్టాండ్ పక్కన టిడిపి జెండా దిమ్మె నూతనంగా నిర్మిచేందుకు అవసరమైన స్థలాన్ని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి గురువారం పరిశీలించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో, వార్డులో పార్టీ జెండా దిమ్మెలను నిర్మిచాలని అధిష్టానం పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. అందులో భాగంగా ఈ నెల 29న వెల్దుర్తి మండల కేంద్రంలో జెండా దిమ్మెలు నిర్మాణానికి స్థానిక టీడీపీ కేడర్ సన్నద్ధమవుతుంది. ఎమ్మెల్యే వెంట జూలకంటి అక్కిరెడ్డి, వెల్దుర్తి మండల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



ఆధార్ కేంద్రంలో మార్పులు, చేర్పులు చేసుకుంటున్న మహిళలు

ఆధార నమోదు కేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి - యడ్లపాడు

ఎడ్లపాడు పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆధార్ నమోదు కేంద్రాన్ని మండల వాసులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో హేమలత దేవి కోరారు. చిన్నారులకు కొత్త ఆధార్ నమోదు, ఆధార్ బయోమెట్రిక్, చిరునామాలో మార్పులు చేర్పులు చేసుకోవచ్చని తెలిపారు.

ఇంటర్వ్యూకు హాజరైన లబ్దిదారులు

రుణ లబ్దిదారులకు ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి - యడ్లపాడు

ఈరోజు ఎడ్లపాడు మండల పరిషత్ కార్యాలయంలో బిసి, కాపు, ఈబిసి కార్పోరేషన రుణ లబ్ధిదారులు ఎస్‌బిఐ యూబీఐ, చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు నుండి అధికారులు ఎంపీడీవో, విస్తరణాధికారి హాజరై ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎడ్లపాడు మండల పరిధిలో మొత్తం 215 మంది దరఖాస్తు చేసుకోగా 95 మంది ఇంటర్వ్యూకి హాజరైనారు.

కళాకారులతో గుమ్మడి వెంకటేశ్వరరావు

కళాకారుల యాక్సిడెంట్ ఇన్సూరెన్స్‌కు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - వినుకొండ

గుమ్మడి కళాపీఠం కమిటీ సభ్యులకు గుమ్మడి వెంకటేశ్వరరావు వారి పెళ్లి రోజు సందర్భంగా కళాకారులకు పోస్టల్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ చేయించారు. గురువారం స్థానిక వెంకటేశ్వర స్టూడియోలో పోస్టల్ ఉద్యోగి ఆధ్వర్యంలో కళాకారులకు యాక్సిడెంట్ ఇన్సూరెన్సు స్కీము కింద రూ. 5లక్షల వరకు చేయించారు. ఒక్కొక్క కళాకారుడికి తన సొంత డబ్బు వ్యక్తికి రూ. 400లు చొప్పున రూ.10వేలు ఇన్సూరెన్సు చేయించారు.

పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలి : మున్సిపల్ ఛైర్మన్ పోలూరి

ప్రజాశక్తి - మాచర్ల రూరల్ :

పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచటానికి పట్టణ ప్రజలు సహకరించాలని మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు అన్నారు. కొత్తగా తెప్పించిన పది చెత్తను తరలించే బండ్లను గురువారం చైర్మన్ పోలూరి నరసింహారావు ప్రారంభించి మాట్లాడుతూ పట్టణంలో పారిశుధ్యానికి, తాగునీటికి ప్రాధాన్యత ఇచ్చి పనిచేస్తున్నామన్నారు. ప్రజలు చెత్తచెదారాన్ని ఎక్కడ పడితే అక్కడ వేయకుండా ఇంటివద్దకు వచ్చే బండ్లలో, చెత్త పాయింట్ల వద్ద వేయాలని కోరారు. మురుగుకాలువల్లో వ్యర్థాలను వేయవద్దని, ప్లాస్టిక్ కవర్లు, కొబ్బరిబోండాలు పడి పూడిపోయి

బండ్లు ప్రారంభిస్తున్న ఛైర్మన్ పోలూరి నరసింహారావు

మురుగునీరు నిలిచి, దోమలు పెరిగి ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని అన్నారు. కార్యక్రమంలో కమీషనర్ డి. వేణుబాబు, శానిటరీ ఇన్స్‌పెక్టర్ రాజా పాల్గొన్నారు.

విద్యతోనే ఉన్నత శిఖరాలు - ఎమ్మెల్యే జూలకంటి

ప్రజాశక్తి - మాచర్ల :

విద్యతోనే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చునని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. గురువారం మాచర్ల రూరల్ మండలం అలుగురాజుపల్లి న్యూటన్స్ గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూట్ 24వ వార్షికోత్సవ కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జూలకంటి పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మంచి క్రమశిక్షణ, నడవడితోనే చదవుల్లో, ఉన్నత ఉద్యోగాల్లో యువత రాణించగలరని వివరించారు. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీని విద్యార్థులు అందిపుచ్చుకోవాలని సూచించారు. కళాశాల కరస్పాండెంట్ జున్నా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చిన్నచిన్న అవకాశాలను మెట్లుగా ఏర్పరచుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన కోరారు

ఐటీ రంగంలో విస్తారమైన అవకాశాలు - అక్కిరెడ్డి

ప్రపంచవ్యాప్తంగా ఐటీ రంగంలో విస్తారమైన అవ

ఎమ్మెల్యేను సన్మానిస్తున్న కళాశాల యాజమాన్యం

కాశాలు ఉన్నాయని న్యూటన్ ఇంజనీరింగ్ కళాశాల పూర్వ విద్యార్థి, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఆయన వెంట జూలకంటి అక్కిరెడ్డి, మద్దిగపు వెంకట్రామిరెడ్డి, జూలకంటి చిరంజీవి రెడ్డి, దుర్గం పూడి శశిభూషణ్ రెడ్డి, బుల్లి రెడ్డి,బోయ వెంకట్రామిరెడ్డి, రామాంజనేయరెడ్డి, బోయ గోపిరెడ్డి, రూరల్ మండలం టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తిరునాళ్ల ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జూలకంటి

తిరునాళ్ల ఏర్పాటు పరిశీలన

ప్రజాశక్తి - మాచర్ల :

పలనాటి ఇలవేల్పు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవ తిరునాళ్ళ ఏర్పాట్లను మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి గురువారం పరిశీలించారు. ఏప్రిల్ 10వ తేదీ నుండి చెన్నుడు బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ ఉత్సవాలకు రాష్ట్రం నలువైపుల నుండి వేలాది మంది భక్తులు ఆలయానికి రానున్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే ఆలయ లోపల నూతనంగా నిర్మిస్తున్న యాగశాలను, వాహనశాలన పరిశీలించారు. కల్యాణ మండపం, వీరభద్రుడి స్వామి ఆలయం, స్వామి వారి రథాన్ని పరిశీలిస్తూ కలయతిరిగారు. అనంతరం స్వామి వారి రథోత్సవానికి సంబందించిన మాడ వీధుల్లో నెలకొన్న అడ్డంకులను పరిశీలించి, అధికారులకు తగిన సూచనలు చేశారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు సూరె యలమందు, కొమెరా దుర్గారావు, కొమెర అనంతరాములు, కంభంపాటి అనీల్ కుమార్, గట్ల కోటిరెడ్డి పాల్గొన్నారు.

నాణ్యతగా రోడ్డు పనులు చేపట్టండి : ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట పట్టణం సత్తెనపల్లి రోడ్డు ఇస్సపాలెం రోడ్ల మరమ్మత్తుల పనులు ప్రారంభ మయ్యాయి. నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పనులను ప్రారంభించి పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రం లోని రోడ్లు అన్ని అధ్వాన్నంగా మారాయన్నారు. కనీసం గోతులు కూడా పూడ్చలేదన్నారు. కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన వెంటనే రోడ్లకు మరమ్మత్తు పనులు చేపట్టామన్నారు. పనులలో నాణ్యతా ప్రమాణాలకు ప్రాధాన్యత ఇవ్వాలని త్వరగతిన పూర్తి చేయాలని

రోడ్డు పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే చదలవాడ

వారిని ఆదేశించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు శాఖమూరి రామ్మూర్తి పాల్గొన్నారు.

క్రీడాకారుడు బోధనం శ్రీనుకు ఆర్థిక సాయం

శ్రీనుకు ఆర్థిక సాయం అందజేస్తున్న నాగశ్రీను రాయల్

ప్రజాశక్తి - వినుకొండ

చండీగర్ బేస్ బాల్ పోటీలకు వినుకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి, క్రీడాకారుడు బోధనం శ్రీను ఆచార్య నాగార్జున యూనివర్సిటీ తరపున ఆల్ ఇండియా గ్లోబల్ యూనివర్సిటీ పోటీలలో ఎన్నికైన విషయం తెలిసిందే. గ్లోబల్ స్టార్ మెగాపవర్ స్టార్ కొణిదెల రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా వినుకొండ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త కొంజేటి నాగశ్రీను రాయల్ శ్రీనుకి రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని నాగ శ్రీను తెలిపారు. కార్యక్రమంలో లెనిన్ మాస్టర్,జనసేన పార్టీ అధికార ప్రతినిధి పారెళ్ళ అభిమన్యు, నూజెండ్ల మండలం ఉపాధ్యక్షుడు పసుపులేటి రజబాబు, కామిశెట్టి కిషోర్, తుమ్మ అనిల్ కుమార్, లక్ష్మణరావు, బిజెపి నాయకులు మహేష్, మండల కార్యదర్శి గణప రమేష్, గ్రామ అధ్యక్షులు అడపాల చిరంజీవి, తెల్ల మేకల రమేష్, మండల స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రేపు మున్సిపల్ సాధారణ సమావేశం

ప్రజాశక్తి - మాచర్ల :

మాచర్ల పురపాలక సంఘం కౌన్సిల్ సాదారణ సమావేశము శనివారం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ డి.వేణుబాబు గురువారం తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పోలూరి నరసింహారావు అధ్యక్షతన జరిగే సమావేశానికి మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి హాజరు కానున్నట్లు తెలిపారు. శనివారం ఉదయం 11 గంటలకు స్థానిక మున్సిపల్ కౌన్సిల్‌లో జరిగే సమావేశానికి కౌన్సిలర్లు అందరూ హాజరు కావాలని, అధికారులు అందుబాటులో ఉండాలని కోరారు.

దరఖాస్తులు పరిశీలిస్తున్న బ్యాంక్ మేనేజర్లు

రుణమేళాకు 169 మంది హాజరు

ప్రజాశక్తి ఈపూరు

మండల కేంద్రమైన ఈపూరు మండల పరిషత్ కార్యా లయంలో గురువారం రుణమేళా నిర్వహించారు. బీసీ,ఈబీసీ, కాపు, కమ్మ కార్పొరేషన్,జనరిక్ ఫార్మసీల కోసం దరఖాస్తుదారులను ఎంపీడీవో కె ప్రభాకరరావు పర్యవేక్షణలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ మేనేజర్లు ఇంటర్వ్యూలు నిర్వహించారు. మండలంలో ఆయా గ్రామాలకు సంబంధించి 292 మంది దరఖాస్తులు చేయగా 169 మంది ఇంటర్వ్యూకు హాజర య్యారు. ఒక్కొక్కరికి రూ. లక్ష నుంచి 5 లక్షల వరకు వివిధ యూనిట్లకు ప్రభుత్వం 50 శాతం రాయితీతో రుణ సదుపాయం కల్పించనుంది.

రంజాన్ తోఫా పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కన్నా

రంజాన్ తోఫా పంపిణీ

ప్రజాశక్తి సత్తెనపల్లి రూరల్

రంజాన్ మాసంలో కఠినమైన ఉపవాస దీక్షలు పాటించటం గొప్ప విషయమని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం ఆయన ముస్లింయూత్ ఆధ్వర్యంలో సత్తెన పల్లి పట్టణం 27వ వార్డులో పేద ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న డాక్టర్ భాగ్యమ్మ

ప్రభుత్వాసుపత్రిలో ప్రపంచ ఓరల్ డే

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ప్రపంచ ఓరల్ డేని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా నిర్వహించినట్లు ప్రముఖ డెంటిస్ట్ బి.భాగ్యమ్మ తెలిపారు. గురువారం ప్రభుత్వ ఆసుపత్రిలో ర్యాలీ నిర్వహించి పేషంట్లకు ఓరల్ కేన్సర్ స్కానింగ్ పరీక్షలు నిర్వహించామన్నారు. ఆసుపత్రిలోని శనిటేషన్ పనివార్లకు ఓరల్ శుభ్రత, పరిశుభ్రత పద్దతులను వివరించామన్నారు. అనంతరం అందరికి మజ్జిగ పాకెట్లు పంపిణీ చేశామన్నారు.ఆశా వర్కర్లకు డెంటల్ హే జీన్ టెక్నిక్‌ను వివరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏ.హెచ్. డాక్టర్ లక్ష్మీ కుమారి, డాక్టర్ అమృత, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

బీసీ కార్పొరేషన్ రుణమేళాకు 281 మంది హాజరు

ప్రజాశక్తి – మేడికొండూరు మండల కేంద్రమైన మేడికొండూరులో గురువారం బిసి రుణమేల క్రెడిట్ క్యాంపు జరిగింది. బీసీ కార్పొరేషన్ కమ్మ, రెడ్డి కాపు, బ్రాహ్మణ, వైశ్య, మేదర కార్పొరేషన్లకు సంబంధించి క్రెడిట్ క్యాంపుకు ఆన్లైన్లో అప్లై చేసుకున్న లబ్ధిదారులు పాల్గొన్నారు. మొత్తం 488 మంది ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్నారు అందులో భాగంగా 281 మంది హాజరయ్యారు. మండలంలో గల వివిధ గ్రామాలలోని బ్యాంక్ మేనేజర్లు భారతీయ స్టేట్ బ్యాంకు, బ్యాంక్ ఆఫ్ బరోడా, బ్యాంక్ ఆఫ్ ఇండియా, చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు మేనేజర్లు, నలుగురు బ్యాంకు సిబ్బంది దరఖాస్తులను పరిశీలించారు. కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి ఇన్చార్జి అధికారి పాటిబండ్ల పూర్ణ శంకరరావు, పలువురు వివిధ బ్యాంకుల అధికారులు దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

ప్రముఖ రంగస్థల కళాకారుడు దీపాల సుబ్రహ్మణ్యం మృతి

ప్రజాశక్తి తెనాలి

సుబ్రహ్మణ్యం (ఫైల్ ఫోటో)

పట్టణానికి చెందిన ప్రముఖ రంగస్థల కళాకారులు, హార్మోనిస్ట్ దీపాల సుబ్రహ్మణ్యం(60) అనారోగ్యంతో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందారు. ప్రస్తుతం ఆయన పట్టణ రంగస్థలం కళాకారుల సంఘం కోశాధికారిగా పని చేస్తున్నారు. పలు భక్తిరస నాటకాలను ప్రేక్షకులకు పరిచయం చేశారు. తిరుపతమ్మ నాటకంతో తెనాలికి తొలి నంది, ఉత్తమ సంగీతం అవార్డు లను కైవసం చేసుకున్నారు. కొద్దిరోజుల కిందట అస్వ స్థతకు గురైన ఆయన గుంటూరు ఆస్పత్రిలో చికిత్స పొందు తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన అంత్య క్రియలు శుక్రవారం నిర్వహించనున్నట్లు తెలిపారు.

రంజాన్ తోఫా పంపిణీ చేస్తున్న కన్వీనర్ ఎండి ఇబ్రహీం

రంజాన్ తోఫా పంపిణీ

ప్రజాశక్తి మంగళగిరి

మంగళగిరి గుడ్ విల్ ముస్లిం సంక్షేమ కమిటీ కార్యాలయంలో రంజాన్‌ను పురస్కరించుకొని గురువారం కమిటీ కన్వీనర్ ఇబ్రహీం, రోక్సాన బేగం దంపతులు ఆధ్వర్యంలో గురువారం పేద ముస్లింలకు కమిటీ కన్వీనర్ ఇబ్రహీం, టీడీపీ మైనార్టీ నాయకులు చేతుల మీదుగా 250 మంది ముస్లింలకు తోఫా అందజేశారు. అనంతరం టీడీపీ మైనార్టీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి నారా లోకేష్ స్పూర్తితో గత 11 ఏళ్ల నుంచి ఇబ్రహీం దంపతులు పేద ముస్లింలకు రంజాన్ తోఫా అంద జేయడం అభినందనీయమన్నారు. నంబూరు, తాడేపల్లి, మంగళగిరిలలో కమిటీ సుమారు 600 కుటుంబాలకు తోపా అందజేసిందన్నారు. కార్యక్రమం టీడీపీ నాయకులు పాతర్ల రమేష్, వెలపాటి విలియం, షేక్ జిలాని, మల్లెల నాగేశ్వరరావు, టీడీపీ మైనార్టీ సెల్ నాయకులు గల్ఫ్ సుభాని, షేక్ సుభాని, రజాక్, సమీరా, ఎండి ఆరిఫ్, జావిద్, ఇస్మాయిల్, అలీ, తెలుగు మహిళా నాయకురాలు కర్లపూడి వెంకాయమ్మ, తహసీన్ పాల్గొన్నారు.

మంగళగిరిలో హీరో రామ్ చరణ్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి మంగళగిరి

గ్లోబల్ స్టార్ కొణిదెల రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా పాత మంగళగిరి శ్రీ కష్ణ చైతన్య వద్ధాశ్రమం లో గురువారం మంగళగిరి పట్టణ చిరంజీవి యువ సేన వల్లంశెట్టి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసి స్వీట్స్ పంచి రామ్ చరణ్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తదనంతరం ఆశ్రమంలో అన్న వితరణ చేపట్టారు. కార్యక్రమంలో కోర్నిపాటి శ్రీను, బళ్ళా శ్రీను, కొండమీది డేవిడ్, సువర్ణగంటి కోటేశ్వరరావు, చింతక్రింది గంగాధర్, సురేష్‌బాబు పాల్గొన్నారు.

సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన

ప్రజాశక్తి తెనాలి

పర్యావరణ పరిరక్షణలో భాగంగా సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్ నిషేధంపై స్థానిక ఉప్పు బజారులోని తాడిపర్తి అంజమ్మ కళ్యాణ మండపంలో గురువారం పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఆధ్వర్యంలో వ్యాపారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బి శేషన్న మాట్లాడుతూ 120 మైక్రానుల కంటే తక్కువ మందం ప్లాస్టిక్ వినియోగం నిషేదమన్నారు. ప్రజలు కూడా మార్కెట్కు వెళ్లేటప్పుడు కచ్చితంగా గుడ్డ సంచి తీసుకొని వెళ్లాలని కోరారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ ఎవరైనా వ్యాపారులు నిషేధిత ప్లాస్టిక్ సంచులను సరఫరా చేస్తే వారికి అపరాధరసం విధిస్తామని హెచ్చరించారు.

మాట్లాడుతున్న కమిషనర్ శేషన్న

సదస్సులో అసిస్టెంట్ కమిషనర్ వి.లక్ష్మీపతి, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె హెలెన్ నిర్మల ఎన్వి రాన్మెంటల్ ఇంజనీర్ మసీమా బేగం, సానిటరీ ఇన్స్పెక్టర్లు వార్డు శానిటరీ సెక్రటరీలు పాల్గొన్నారు.

పాస్టర్ ప్రవీణ్ కుమార్ మృతి పట్ల నిరసన ర్యాలీ

ప్రజాశక్తి చేబ్రోలు పాస్టర్ ప్రవీణ్ కుమార్ అనుమానాస్పద మృతి పట్ల చేబ్రోలు మండలంలోని 13 గ్రామాలలో ఉన్న క్రైస్తవ పెద్దలు నారాకోడూరు ప్రధాన కూడలి నుంచి చేబ్రోలు మెయిన్ సెంటర్లోని డాక్టర్ బాబు జగజీవన్ రావ్ విగ్రహం వరకు శాంతి ర్యాలీ నిర్వహించారు. విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు . క్రైస్తవులపైన దైవజనుల పైన , ప్రార్థన మందిరాల పైన దాడులను అరికట్టాలని అలాంటి అసాంఘిక శక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చేబ్రోలు తహసిల్దార్ కే శ్రీనివాస శర్మకు, స్టేషన్ హౌస్ ఆఫీసర్ డి వెంకటకృష్ణకు వినతి పత్రం అందించారు.

పొన్నూరు పాస్టర్ ప్రవీణ్ మతికి కొవ్వొత్తులతో నిరసన తెలిపిన పొన్నూరు దళిత సంఘ నాయకులు పాస్టర్ పగిడాల ప్రవీణ్ మృతిపై అనుమానాలు ఉన్నాయని , ప్రభుత్వం వెంటనే స్పందించి విచారణ వేగవంతం చేసి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పొన్నూరు అంబేద్కర్ సెంటర్ వద్ద దళిత నాయకుడు జంగా రాజేష్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కార్యక్రమంలో దళిత నాయకులతో పాటు, క్రిస్టియన్ యూత్ సభ్యులు, అంబేద్కర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

ఎరుకలపూడిలో ఉచిత మెగా వైద్యశిబిరం

ప్రజాశక్తి–తెనాలిరూరల్

అత్యధిక ప్రమాణాలు, నైపుణ్యంతో కూడిన వైద్యాన్ని అందించాల్సిన ఆవశ్యకత యువ డాక్టర్లపై ఉందని కృష్ణ, గుంటూరు ఉమ్మడి జిల్లాల పట్టబద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. చందు సుబ్బారావు స్మారక ఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో గురువారం ఎరుకలపూడి గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఎమ్మెల్సీ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ దివంగత చందు వెంకట్రావు వంశ పారంపర్యాన్ని కొనసాగిస్తున్న వైద్య శాల తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రాచుర్యం పొందిందన్నారు. సుమారు 340 మంది మానసిక రోగులు ఈ ఆశ్రమంలో చికిత్స పొందుతున్నారని తెలియజేసారు. డాక్టర్ చందు హేమ జన్మ దినాన్ని పురస్కరించుకుని మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వ హించడం ఆనందంగా ఉందని ఆశ్రమ నిర్వాహకులు చందు హనుమంత్ కుమార్ అన్నారు. 500మంది చికిత్స చేయించుకున్నారు. ఆస్టర్ రమేష్ వైద్యశాల గుండె వైద్య నిపుణులు డాక్టర్ సారంగి, జనరల్ మెడిసిన్ వైద్యనిపుణులు డాక్టర్ గీత, ఎముకల వైద్య నిపుణులు డాక్టర్ రవీంద్ర గోపి, ప్రసూ తి, స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ భాను తేజ, విజయవాడ నుంచి వచ్చిన దంత వైద్య నిపుణులు డాక్టర్ రిషిరాహుల్ రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. మందులను ఉచితంగా పంపిణి చేశారు. కఠెవరం సర్పంచ్ బండికళ్ల ప్రసాద్ డాక్టర్ దీప్తి, డాక్టర్ విశాల్ దేవ్, మానసిక వైద్యులు డాక్టర్ సుస్మిత, డాక్టర్ ప్రత్యూష, ఆయుర్వేదిక్ వైద్యులు సతీష్‌కుమార్, డాక్టర్ సునీత, డాక్టర్‌చక్రవర్తి, డాక్టర్ రవిశంకర్ పాల్గొన్నారు.

వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్

రాష్ట్ర ప్రయివేట్ డిగ్రీ కళాశాల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం

మాట్లాడుతున్న అసోసియేషన్ అధ్యక్షులు వై రమణ

ప్రజాశక్తి మంగళగిరి

రాష్ట్ర ప్రయివేట్ డిగ్రీ కళాశాల మేనేజ్‌మెంట్ సర్వసభ్య సమావేశం గురువారం మంగళగిరి పట్టణంలోని వైష్ణవి కళ్యాణ మండపంలో జరిగింది. సమావేశానికి రాష్ట్ర వ్యాప్తంగా 250 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. సమావేశంలో ప్రయివేట్ డిగ్రీ కళాశాల సమస్యల గురించి చర్చించారు. భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ కళాశాల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి, కళాశాల మేనేజ్‌మెంట్ కమిటీ వారధిగా ఉండి పని చేస్తుందని అసోసియేషన్ నాయకులు తెలిపారు. 18 సమస్యలను విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిం దని వాటిల్లో కొన్ని సమస్యలు పరిష్కారం అయ్యాయనీ, ముఖ్యమంత్రికి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నూతన అసోసియేషన్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. రాష్ట్ర గౌరవఅధ్యక్షులుగా సిహెచ్ విజయ భాస్కర్ రెడ్డి, అధ్యక్షులుగా వై రమణజీ, ప్రధాన కార్యదర్శిగా జి రాజ్ కమార్ చౌదరి, ట్రెజరర్ గా పి రాజశేఖర్, సహాయ కార్యదర్శిగా వి శ్యామ్ కుమార్‌ను ఎన్నుకున్నారు. కార్య క్రమం లో అసోసియేషన్ నాయకులు వి. ప్రసాద్, డి శ్రీని వాస రావు, వివిధ జిల్లాల నుండి నాయకులు పాల్గొన్నారు.

కెఎల్‌యులో ముగిసిన ఆర్కిటెక్చర్ విభాగం అంతర్జాతీయ సదస్సు

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్

కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలోని స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ విభాగం అద్వర్యంలో రెండు రోజుల పాటు జరిగిన అంతర్జాతీయ సదస్సు గురువారం ఘనంగా ముగిసింది. న్యూ సెమినార్ హాల్‌లో ఫ్యూచర్ ఎక్స్ రీ ఇమాజినింగ్ స్పేసేస్, రీడిఫైనింగ్ ఫ్యూచర్ అనే అంశంపైన ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఈ సదస్సుకు గుజరాత్, అహ్మదాబాద్ లోని ఎమెరిటస్, పి.పి సావని యూనివర్సిటీ ఆర్కిటెక్ట్ ఆచార్య గిరీష్ మిస్త్రీ, కేరళ, కొచ్చి నుండి బిల్డింగ్ సైంటిస్ట్, టెడెక్స్ స్పీకర్ ఆర్కిటెక్ట్ ప్రతీక్ సుధాకరన్ లు ముఖ్య అతిథులుగా హాజరయి ప్రసంగించారు. సదస్సుకు కెఎల్ స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ విభాగాధిపతి ఆర్కిటెక్ట్ ప్రియా జాన్సన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫ్యూచర్ ఎక్స్ రీ ఇమా జినింగ్ స్పేసేస్, రీడిఫైనింగ్ ఫ్యూచర్ అనే అంశం పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. అంతర్జాల వేదిక ద్వారా సింగపూర్ యూనివర్సిటీ అఫ్ టెక్నాలజీ అండ్ డిజైన్ నుండి అసిస్టెంట్ ప్రొఫెసర్, ఆర్కిటెక్ట్ ఇమ్మానుయేల్ ఖో, ఢిల్లీ నుండి ప్రాక్టీసింగ్ ఆర్కిటెక్ట్ లాండ్స్కేప్ ఆర్కిటెక్ట్ మిథిలా మాటోలు కీలకోపన్యాసం చేశారు. అనంతరం వారు మాగజైన్ ట్రోవ్ 2025ను ఆవిష్కరణ చేశారు. కార్యక్రమం లో వర్శిటీ వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్ధసారధివర్మ, ప్రోవీసీలు డాక్టర్ ఏవీఎస్. ప్రసాద్, డాక్టర్ కె.రాజశేఖర రావు, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, విద్యార్ధి సంక్షేమ విభాగం ఇంచార్జి డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్, కెఎల్ స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ విభాగాధిపతి ఆర్కిటెక్ట్ ప్రియా జాన్సన్ పాల్గొన్నారు.

ఎడ్ల బల ప్రదర్శన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే ఆనంద్ బాబు

ప్రజాశక్తి తెనాలి : స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో ఈనెల 29 నుంచి ప్రారంభం కానున్న ఆలపాటి శివ రామకృష్ణయ్య మెమోరియల్ జాతీయ స్థాయి ఎడ్ల బల ప్రదర్శన, బండలాగుడు, పశు పాల ప్రదర్శన ఏర్పాట్లను ఆహ్వాన కమిటీ చైర్మన్, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిదవ సారి ఎడ్ల బలప్రదర్శన పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. టిడిపి ఆవిర్భావ దినోత్సవం రోజున పోటీలు ప్రారంభమవుతాయని, కృ ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పుట్టినరోజు ఏప్రిల్ 4వ తేదీ వరకు కొనసాగుతాయన్నారు. పోటీల బుక్లెట్ ను ఆవిష్కరిం చారు. ఆయన వెంట పలువురు పార్టీ నాయకులు ఉన్నారు.

పట్టణంలో సిసి రోడ్డుకు శంకుస్థాపన

ప్రజాశక్తి తెనాలి

స్థానిక 9వ వార్డు రేలంగి వారి వీధిలో సిసి రోడ్డు నిర్మాణా నికి మున్సిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక గురువారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రూ.9.30 లక్షల అంచనా వ్యయంతో పనులు ప్రారంభించామని, 128 మీటర్ల పొడవులో రోడ్డు నిర్మాణం జరుగుతుందన్నారు. ప్రాధా న్యతాక్రమంలో అన్ని వార్డులలో గుర్తించిన పనులు పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ బి శేషన్న, మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ సూరిబాబు, వి భాస్కర్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

రూరల్ సిఐగా ఉమేష్ బాధ్యతలు

ప్రజాశక్తి–తెనాలిరూరల్

తెనాలి రూరల్ సిఐగా ఆర్ ఉమేష్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో తెనాలి పిసిఆర్‌లో విధులు నిర్వహించి సత్తెనపల్లి, గురజాల, అద్దంకి రూరల్ సర్కిళ్లలో సీఐగా విధులు నిర్వర్తించినట్లు తెలిపారు. ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం తెనాలి డిఎస్పి కార్యాలయంలో డిఎస్పి బి జనార్ధనరావును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందించారు. రూరల్ ఎస్సై ప్రతాప్, సిబ్బంది సిఐ కి స్వాగతం పలికారు.

పోస్టర్ విడుదల చేస్తున్న సత్యనారాయణ, రాజశేఖర్‌రావు

నేడు కెఎల్‌యులో టెక్ఎక్స్‌పో 2025

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్

కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలో నేటి నుండి రెండు రోజుల పాటు టెక్ ఎక్స్ ఫో 2025 జరగుతుందని ఐఒటి (ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్) విభాగాధిపతి డాక్టర్ పి.సత్యనారాయణ తెలిపారు. గురువారం ఆయన ప్రో వైస్ చాన్సులర్ డాక్టర్ కె.రాజశేఖర రావుతో కలిసి ఐఒటి టెక్ ఎక్స్ పో 2025 పోస్టర్‌ను విడుదల చేశారు. డైనమిక్ ప్లాట్‌ఫారమ్ ఐఒటి ఎక్స్ పో 2025ను ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఒటి) విభాగం శుక్ర, శని వారాల్లో నిర్వహించ నుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో వర్శిటీ వైస్ చాన్సు లర్ డాక్టర్ జి.పార్ధసారధివర్మ, ప్రోవీసీలు డాక్టర్ ఏవీఎస్.ప్రసాద్, డాక్టర్ కె.రాజశేఖరరావు, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, విద్యార్ధి సంక్షేమ విభాగం ఇంచార్జి డీన్ డాక్టర్ కెఆర్ఎస్. ప్రసాద్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ విభాగాధిపతి డాక్టర్ పి.సత్యన్నారాయణ పాల్గొన్నారు.

ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ అధ్యక్షురాలిగా డాక్టర్ విజయ

ప్రజాశక్తి-గుంటూరు

లలిత గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్, న్యూరో సైన్సెస్ విభాగాధిపతి డాక్టర్ పి.విజయ ప్రతిష్టాత్మక ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ అధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు. మార్చి 20 నుండి 23 వరకూ లక్నోలోని హాలిడే ఇన్‌లో జరిగిన 18వ వార్షిక ఇండియన్ నేషనల్ స్ట్రోక్ కాన్ఫరెన్స్ సందర్భంగా డాక్టర్ విజయ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ పదవిని అధిరోహించిన తొలి ఆంధ్రప్రదేశ్ న్యూరాలజిస్ట్‌గా ఆమె అరుదైన ఘనత సాధించారు. ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ దేశవ్యాప్తంగా స్ట్రోక్ నిపుణులను ప్రాతినిధ్యం వహిస్తున్న సంస్థగా 1300 మందికిపైగా సభ్యులను కలిగి ఉంది. చండీఘర్‌లోని పిజిఐఎంఇఆర్‌కి పూర్వ విద్యార్థిగా డాక్టర్ విజయ విద్యాపరంగా అత్యుత్తమ అకడమిక్ రికార్డు కలిగి ఉన్నారు. 1996లో ఆంధ్రప్రదేశ్‌లో మొదటి స్ట్రోక్ యూనిట్‌ను స్థాపించిన పయనీర్‌గా, గత మూడు దశాబ్దాలుగా స్ట్రోక్‌చికిత్స, పరిశోధన, విధాన రూపకల్పనలో అంకితభావంతో పనిచేస్తున్నారు. ప్రముఖ జర్నల్స్‌లో 60కిపైగా ప్రచురణలతో స్ట్రోక్ సంరక్షణ విధానాలను రూపొందించటంలో ఆమె కీలక భూమిక పోషిస్తున్నారు.

కిమ్స్ శిఖరలో సంక్లిష్టమైన స్ట్రోక్‌కు విజయవంతంగా చికిత్స

ప్రజాశక్తి-గుంటూరు

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న వైద్యులు

గుంటూరులోని కిమ్స్ శిఖర హాస్పిటల్‌లో అధునాతన న్యూరో వాస్కులర్ విభాగం మరోసారి సంక్లి ష్టమైన స్ట్రోక్ కేసును విజయవంతంగా నిర్వహించారు. చికిత్స వివరాలను గురువారం మీడియా సమావేశంలో వైద్యులు వెల్లడించారు. 76 ఏళ్ల వ్యక్తి స్ట్రోక్‌కు చికిత్స తీసుకుంటున్నప్పటికీ కుడివైపు శరీర భాగం తరచూ బలహీనతకు గురవుతుండటంతో హాస్పిటల్ న్యూరాలజిస్ట్ డాక్టర్ ప్రదీప్ కుమార్‌రెడ్డి నేతత్వంలో పరీక్షలు నిర్వహించి మెదడుకు రక్తాన్ని సరఫరా చేసి, కరోటిడ్ ధమనులలో కొవ్వు కొలెస్ట్రాల్, ఇతర పదార్థాలు పేరుకుపోవడం (కరోటిడ్ ధమని వ్యాధి) గుర్తించారు. న్యూరో సర్జన్ డాక్టర్ లక్ష్మణరావు నేతత్వంలో బ్రెయిన్ ఆంజియోగ్రామ్ నిర్వహించి మెదడులో రక్తనాళం కూడా బలహీనపడి ఉబ్బినట్లు, బుడగల లాంటి పరిస్థితి ఉన్నట్లు గుర్తించారు. దీంతో రోగికి చికిత్స అందించడం క్లిష్టతరంగా మారింది. డ్యూయల్ ఆంటీ ప్లేట్లెట్ తెరపీని ఉపయో గించి రోగికి చికిత్స అందించాలని నిర్ణయించారు. ఈపద్ధతిలో ప్రమాదాలు, ప్రయోజనాలు క్షుణ్ణంగా అంచనా వేసిన తర్వాత న్యూరో ఇంటర్వెన్షనల్ స్పెషలిస్ట్ డాక్టర్ వివేక్, ఏకకాలంలో కరోటేడ్ ఆర్ట్ స్టెంటింగ్, అన్యూరిజం కాయిలింగ్ విధానాన్ని నిర్వహించారు. ఇది రోగి పరిస్థితిని మెరుగు పరచడానికి ఎంతో ఉపయోగపడింది. ప్రక్రియ తర్వాత రోగి స్థిరంగా ఉండటంతో పాటు రోగిని ప్రభావితం చేసే పోకల్ వీక్నెస్ న్యూరోలాజికల్ సమస్యలు లేకపోవడాన్ని గుర్తించారు. కిమ్స్ శిఖర హాస్పిటల్‌లో మల్టీ స్పెషాలిటీ విభాగాల పర్యవేక్షణలో నిపుణులైన డాక్టర్ల బందం ఆధునిక సాంకేతిక వైద్య విధానాన్ని అందిపుచ్చుకొని కేసును విజయవంతంగా నిర్వహించారని సిఓఓ సుధాకర్ జాదవ్ తెలిపారు. ఈ సమావేశంలో ఎమర్జెన్సీ మెడిసిన్ రాజశేఖర్ మాలెంపాటి తదితరులు పాల్గొన్నారు.

హిందూ ఫార్మసి కాలేజీలో ప్రాంగణ ఎంపికలు

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న శ్రీధర్

స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాలలో గురువారం ఇండియన్ హెల్త్‌కేర్ బిపిఒ చెన్నై వారు నిర్వహించిన పూల్‌క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్-2కె25 ఇంటర్వ్యూలకు వివిధ కళాశాలల నుంచి 77 మంది విద్యార్థులు హాజరైనట్లు ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం తెలియ చేశారు. ఈ కార్యక్రమానికి ఇండియన్ హెల్త్‌కేర్ బిపిఒ, సిఇఒ జె.శ్రీధర్ విద్యార్థులకు ఇంటర్వ్యూ నిర్వహించారు. ఈఇంటర్వ్యూలో 66 మందిని మెడికల్ కోడింగ్ ఎక్జిక్యూటివ్, మెడికల్ బిల్లింగ్ ఎగ్జిక్యూటివ్ పోస్ట్‌లకు ఎంపిక చేసినట్లు తెలిపారు. వారందరికీ వారం రోజులలో జాబ్ ఆఫర్ పంపనున్నట్లు శ్రీధర్ తెలియచేశారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, కార్యదర్శి డాక్టర్ ఎస్.మధుసూదనరావు వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ పి. సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

ఫిజియోథెరపిస్ట్ ఫెడరేషన్ బలోపేతానికి కృషి

ప్రజాశక్తి-గుంటూరు

నూతన అధ్యక్షుడిని అభినందిస్తున్న కార్యవర్గ సభ్యులు

ఆంధ్రప్రదేశ్ ఫిజియో థెరపిస్ట్ ఫెడరేషన్‌ను బలోపేతం చేయటం ద్వారా ఫిజియో థెరపిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అసోసియేషన్ నూతన అధ్యక్షులు డాక్టర్ బి.వి. హరికృష్ణ పేర్కొన్నారు. ఫెడరేషన్ సమావేశం స్థానిక అరండల్‌పేటలోని సాయి వెంకట ఫిజియో థెరపి అండ్ ఆక్యుపంచర్ క్లినిక్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ హరికృష్ణ మాట్లాడుతూ వైద్యరంగంలో సాధారణ చికిత్సలు, ఆపరేషన్ల అనంతరం అవసరమైన రోగులకు ఫిజియోథెరపీ వైద్యసేవలు కీలక భూమిక వహిస్తున్నాయన్నారు. నూతన రాష్ట్రంలో 80కిపైగా ఫిజియోథెరపీ కళాశాలలో ద్వారా వందలాదిమంది విద్యను అభ్యసిస్తున్నారని వారికి ఫెడరేషన్ ద్వారా కావాల్సిన వృత్తిపరమైన మెలకువలు సెమినార్ల ద్వారా అందించబోతున్నట్లు చెప్పారు. ఫెడరేషన్ బలోపేతానికి అన్ని జిల్లాలలో ఫెడరేషన్ సభ్యుల సహకారంతో ప్రణాళికతో కృషి చేయబోతున్నట్లు తెలిపారు. త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రిని, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్, రాష్ట్ర ఉన్నతాధికారులను కలసి రాష్ట్ర కౌన్సిల్ పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసేలా కృషి చేస్తామని వివరించారు. కార్యదర్శి షేక్.సుభాని ప్రసంగించారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు డాక్టర్ సతీష్‌కుమార్, డాక్టర్ దయాకర్, డాక్టర్ రాజేంద్రప్రసాద్, డాక్టర్ ఇమ్రాన్‌ఖాన్, డాక్టర్ ఏడుకొండలు, డాక్టర్ ఖాజా, డాక్టర్ గ్రేస్, డాక్టర్ మురళీధర్, డాక్టర్ వినుకొండ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలని ఆరోగ్యమిత్రలు ఆందోళన

మద్దతు తెలిపిన ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

డాక్టర్ ఎన్.టి.ఆర్ వైద్య సేవ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ సిబ్బంది 17 సంవత్సరాల సర్వీసుని పరిగణలోకి తీసుకొని అందరినీ ప్రభుత్వ కాంట్రాక్టు ఉద్యోగులుగా గుర్తించి, డి.పి.ఒ క్యాడర్ ఇవ్వాలని ఎన్టీఆర్ వైద్య మిత్రులు డిమాండ్ చేశారు. ఏపీ వైద్యమిత్ర కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో వైద్య మిత్రుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళగిరిలోని ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ రాష్ట్ర కార్యాలయం వద్ద గురువారం రాష్ట్ర వ్యాప్తంగా హాజరైన వైద్య మిత్రలు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన ఆరోగ్య మిత్రులు ఎన్నారై వై జంక్షన్ నేతన్న సర్కిల్ నుండి ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ కార్యాలయానికి ర్యాలీగా చేరుకున్నారు. వారి నిరసనకు కృష్ణ గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణ్‌రావు సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతు ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న వైద్య మిత్రులు, ఆరోగ్య మిత్రులు చాలీచాలని వేతనాలతో, ఉద్యోగ భద్రత లేకపోవడంతో అల్లాడిపోతున్నారని విమర్శించారు. వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. ప్రధానంగా ఎన్టీఆర్ వైద్య సేవ పథకాన్ని ఇన్సూరెన్స్ కంపెనీకి అప్పగిస్తారని వైద్య మిత్రులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. త్వరలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్‌ను కలిసి సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్తామని చెప్పారు.

మాట్లాడుతున్న కెఎస్ లక్ష్మణరావు

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కనీస వేతనం అమలు చేయాలని, డాక్టర్ ఎన్.టి.ఆర్ వైద్యసేవ ఉద్యోగి చనిపోయిన కుటుంబాలకు రూ.15 లక్షలు ఎక్స్ గ్రేషియా, రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.10 లక్షలు, ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగాలలో సర్వీసు వెయిటేజి అందరికి కల్పించాలని, డాక్టర్ ఎన్.టి.ఆర్ వైద్యసేవ ఫీల్డ్ సిబ్బందికి, అంతర్గత ప్రమోషన్లు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు జాకీర్ హుస్సేన్, దేవేంద్ర నాయక్,ఎం సుధీర్, బి శేఖర్, టి ప్రభావతి, ఎ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు. వైద్య ఆరోగ్య మిత్రలను కార్యాలయం లోపలికి వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవడంతో వారు కార్యాలయ వెలుపల ప్రాంగణంలో బైఠాయించి నిరసన తెలిపారు.

అన్న క్యాంటిన్ల ఆహార వేళల్లో మార్పులు

ప్రజాశక్తి-గుంటూరు

అన్న క్యాంటిన్‌ను సందర్శించిన కమిషనర్

అన్నక్యాంటీన్లలో టిఫిన్, మధ్యాహ్నం, భోజనాన్ని ప్రభుత్వ నిర్దేశిత సమయంలో అందు బాటులో ఉండేలా చూడాలని, శుక్రవారం నుండే మార్చిన సమయాన్ని పాటిం చాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అధికారులను, అక్షయపాత్ర సిబ్బందిని ఆదేశించారు. గురువారం చుట్టగుంట సెంటర్‌లోని అన్న క్యాంటీన్‌ని పరిశీలించి ఆహార సమయాలపై ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులపై సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అన్న క్యాంటీన్లలో ఉదయం టిఫిన్ 7 నుండి 9 గంటల వరకు, మధ్యాహ్నం భోజనం 12 నుండి 2:30 గంటల వరకు, రాత్రి డిన్నర్ ని 7 గంటల నుండి 8:30 గంటల వరకు అందించాలన్నారు. అలాగే పరిశుభ్రమైన వాతావరణంలో ఆహారం అందించడానికి ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. ఆయా క్యాంటీన్ల వద్ద లైట్లు, తాగునీటి ఏర్పాట్లు, మొక్కలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఏమైనా మరమ్మతులు ఉంటే ఎప్పటికప్పుడు చేయాలని, క్యాంటీన్ల పరిశీలనకు నోడల్ అధికారులను కూడా నియమించామని తెలిపారు. అక్షయ పాత్ర సిబ్బంది కూడా క్యాంటీన్ పరిశుభ్రతలో భాధ్యతగా ఉండాలన్నారు.

మలినేనిలో టెక్నో, కల్చరల్, స్పోర్ట్స్ ఫెస్ట్

ప్రజాశక్తి-గుంటూరు

విద్యార్థులు రూపొందిన నమూనాలు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే నసీర్, తదితరులు

స్థానిక మలినేని పెరుమాళ్ళ ఫార్మసీ కాలేజిలో జరిగిన రెండ్రోజుల టెక్నో కల్చరల్ అండ్ స్పోర్ట్స్ ఫెస్ట్‌లో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ పాల్గొని మాట్లాడుతూ ఫార్మసీ విద్య అనేది ఒక ఆచరణాత్మక పరిజ్ఞానం కలిగిన విభాగం అని తెలిపారు. ఇది దేశ ప్రజల ఆరోగ్య సంరక్షణలో ఎంతో ఉపయోగపడుతుందని, కళాశాల చైర్మన్ డాక్టర్ మలినేని పెరుమాళ్ళ మాట్లాడుతూ కోవిడ్ వంటి కష్ట కాలంలో ఫార్మసిస్టులు ముఖ్యపాత్రను పోషించారని అన్నారు. ఫార్మసీ రంగం 8 శాతం నుండి 18 శాతం పెరిగినట్లు వివరించారు. దీనితోపాటు ఫెస్ట్‌కు సంబంధించిన తన అభిప్రాయాలు, సూచనలను విద్యర్థులతో పంచుకున్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్. డి శ్రీనివాసరావు, డాక్టర్ జె.కిషోర్‌బాబు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.సుధాకర్‌రావు, డాక్టర్ జి.రాజేష్ పాల్గొన్నారు.

అబద్ధాల్లో పెద్ద.. నిజాల్లో చిన్న

మాజీ మంత్రి అంబటి రాంబాబు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

కేంద్రం నిర్మించాల్సిన పోలవరం ప్రాజెక్టును కమీషన్ల కోసం కక్కుర్తితో ప్రాజెక్టును సర్వనాశనం చేసిన చంద్రబాబు నాయుడు తాము నిధులు మళ్లించామని అసత్య ప్రచారం చేస్తున్నారని మాజీ జలవనరులశాఖ మంత్రి అంబటి రాంబాబు ఆరోపించారు. గుంటూరు లోని తన కార్యాలయంలో గురువారం సాయంత్రం ఆయన మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడారు. కేంద్రం ప్రాజెక్టుకు నిదులు ఇస్తుందని, ఖర్చుపెట్టిన వివరాలు ఇస్తేనే నిధులు వస్తాయని ఈ దశలో గత ప్రభుత్వం పోలవరం నిధులను ఇతర పథకాలకు మళ్లించిందని ఎలా ఆరోపిస్తారని ప్రశ్నించారు. ఈ ఆరోపణలను రుజువు చేస్తే తాను చంద్రబాబు కాళ్లు మొక్కుతానని సవాల్ చేశారు. పోలవరం విషయంలో చంద్రబాబు చేసిన తప్పులను తమపై మోపడానికి గత ఆరేళ్లుగా చేస్తూనే ఉన్నారని తెలిపారు. చంద్రబాబు తప్పిదాల వల్లనే ప్రాజెక్టు పనుల్లో జాప్యం జరిగిందన్నారు. తమ హయంలోనే పనులు వేగంగా జరిగాయని తెలిపారు. అబద్ధాల్లో అందరి కంటే పెద్ద అయిన చంద్రబాబు నిజం చెప్పడంలో అందరి కంటే చిన్న అని ఎద్దేవా చేశారు. 2014లో కేంద్రం నుంచి పోలవరం స్వాధీనం చేసుకున్నప్పుడు ప్రాజెక్టును 2018లోనే పూర్తి చేస్తామన్నారని గుర్తు చేశారు. 2018లో పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి 2019 ఎన్నికలకు వెళ్తామని అప్పటి ఇరిగేషన్ మంత్రి దేవినేని ఉమ అసెంబ్లీలో ప్రకటించారన్నారు. ఇప్పుడు మళ్లీ అధికారంలోకి వచ్చాక, 2027లో పోలవం పూర్తి చేస్తామని చంద్రబాబు చెబుతున్నారు. అవకాశం దొరికినప్పుడల్లా జగన్ మీద దుష్ప్రచారం చేస్తున్న కూటమి ప్రభుత్వం, చివరకు పోలవరం పనుల్లో కూడా అదే ధోరణితో వ్యవహరిస్తోందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 9 ఏళ్లు సీఎంగా పని చేసిన చంద్రబాబు, ఏనాడూ పోలవరం ప్రాజెక్టు గురించి ఆలోచించ లేదన్నారు. 2004లో రాజశేఖర్ రెడ్డి సిఎం అయ్యాకే అన్ని అనుమతులు తెచ్చి భూమి పూజ చేశారని పోలవరం కోసం తవ్విన కాల్వలనే టిడిపి ప్రభుత్వం పట్టిసీమ కోసం వినియోగించుకుందని గుర్తు చేశారు. టిడిపి హయంలో పోలవరంకు నిధులు సరిగా రాలేదని మొదటి దశ పూర్తికి జగన్ చొరవతోనే రూ.12,557 కోట్లు మంజూరు అవ్వగా అవి కూటమి ప్రభుత్వం రాగానే విడుదల చేశారని తెలిపారు. చంద్రబాబు నాయుడే పోలవరం నిధులను మళ్లించారని ఈవిషయం సాక్ష్యాత్తు ప్రధాన మంత్రి మోడీనే గుంటూరు సభలో చెప్పారని అలంబటి దుయ్యబట్టారు. క్లిష్టమైన పనులు స్పిల్‌వే, అప్రోచ్ ఛానల్, స్పిల్ ఛానల్, పైలట్ ఛానల్ పూర్తి చేసిన ఘనత వైసిపి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.

జన స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రముఖ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులలో ఒకటైన జన స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ గుంటూరు శాఖను గురువారం స్థానిక అమరావతి రోడ్డులో ప్రముఖ పారిశ్రామిక వేత్త పొలిశెట్టి శ్యామ్ సుందర్ ప్రారంభించారు. ఈ బ్యాంకు నుంచి డిపాజిట్లు, గహ రుణాలు, బంగారు రుణాలు, సెక్యూర్డ్, వ్యాపార రుణాలు, ఎంఎస్‌ఎంఈ రుణాలు, సరఫరా వైన్ ఫైనాన్స్, వ్యవసాయ రుణాలు అందిచనున్నట్టు జన స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఎండి, సీఈఓ అజయ్ కన్వాల్ తెలిపారు. రాష్ట్రంలో ప్రధాన వాణిజ్య కేంద్రంగా ఉన్నగుంటూరులో తమ శాఖ ద్వారా వ్యాపార సంస్థలు, వ్యక్తులకు అత్యుత్తమ ఆర్థిక సేవలను అందిచనున్నట్టు తెలిపారు. డైరక్టరు శ్యామ్ సుందర్ పోలిశెట్టి మాట్లాడుతూ, గుంటూరులో తమ మొదటి శాఖతో జన స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ద్వారా వ్యాపార వేత్తలకు ఉపయోగపడుతుందనాన్రు. జన స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఇప్పుడు 25 రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాలలో 796 శాఖలను నిర్వహిస్తుందన్నారు. వీటిలో 32.33 శాతం అన్ బ్యాంక్డ్ రూరల్ సెంటర్ (యుఆర్సీ) శాఖలు దాదాపు 25000 మంది ఉద్యోగులు సంస్థకు వున్నారని తెలిపారు.

బ్యాంకును ప్రారంభిస్తున్న పోలిశెట్టి శ్యాం సుందర్